# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 88 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -30- మార్చి- 2025


## ఒవైసీ లాంటి వాళ్లు 100 మంది వచ్చినా

# ఆ బిల్లు ఆగదు: బండి సంజయ్

త్వరలో వక్ఫ్ బోర్డు సవరమ బిల్లు ఆమోదం పొందుతుందన్న బండి సంజయ్

ముస్లిం సమాజం, మేధావులు ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని వెల్లడి

ఈ బిల్లును మతం కోణంలో చూడవద్దని విజ్ఞప్తి



హైదరాబాద్: ఒవైసీ వంటి వారు వంద మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆపలేరని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒవైసీ తాత వచ్చినా ఈ బిల్లు ఆగదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ముస్లిం సమాజం, మేధావులు వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఒవైసీ వస్తే బిల్లు ఆగుతుందా అని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తామని చెప్పినప్పుడు తనకు కరీంనగర్‌లోని పేదవాడు గుర్తుకు వచ్చాడని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్సులోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం కేంద్ర సహాయ మంత్రి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, మిగతా..2లో

## బీసీల జనాభా తగ్గించారు..

# రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్

- గ్రామాలు, కులాల వారీగా రేవంత్ ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్
- పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు.
- బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ, 58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవులు ఇచ్చామని



- బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు.

కామారెడ్డి: బీసీల బిల్లులను కేంద్రం ప్రభుత్వం ఆమోదించేలా బీజేపీ నేతలు ఒత్తిడి తేవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని

## హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌తో భట్టి విక్రమార్క సమావేశం



- హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడి
- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న భట్టివిక్రమార్క
- తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశముంటుందని వెల్లడి

## తెలుగుదేశం పార్టీ

# మాకు కన్నతల్లి వంటిది

- ఢిల్లీలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు - పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- కార్యకర్తలకు ఎప్పుడూ అండుబాటులో ఉంటాం. కార్యకర్తలే పార్టీని నడిపించే రథసారథులు"
- పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు.
- గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు

చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళ్తున్నాం.



## రికార్డులు సృష్టించాలన్నా, ఆ రికార్డులు బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యం

- ★ పార్టీలో ఎప్పుడూ యువరక్తం కావాలి
- ★ రెడ్‌బుక్ పేరు చెప్పగానే బాత్?రూంలో కాలు జారి పడుతున్నారు
- ★ ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



అమరావతి : ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, నారా లోకేశ్, పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళి అర్పించారు. ఈ క్రమంలో మంత్రి లోకేశ్? మాట్లాడుతూ పార్టీలో సంస్కరణలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్? కీలక వ్యాఖ్యలు చేశారు. 3 సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాత స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్ తీసుకోవాలన్నారు. 4 సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మిగతా..2లో

## మయన్మార్?కు 15 టన్నులు సహాయ సామగ్రి

# అండగా ఉంటామని మోదీ హామీ

భూకంపాలపై ప్రధాని నరేంద్రమోదీ విచారం వ్యక్తం




- ★ ఉత్తర్?ప్రదేశ్? నుంచి మయన్మార్? వెళ్లిన విమానం
- ★ టెంట్లు, స్లీపింగ్ బ్యాగులు, దుప్పట్లు, ఆహారం మందులు పంపిణీ
- ★ భారీ భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌కు భారత్ అపన్నహస్తం అందించింది.

ఢిల్లి : భారీ భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌కు భారత్ అపన్నహస్తం అందించింది. మయన్మార్‌ను ఆదుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటన మేరకు ఆ దేశాన్ని ఆదుకునేందుకు దాదాపు 15 టన్నులు సహాయ సామగ్రిని పంపింది. భూకంప బాధితులను ఆదుకునేందుకు టెంట్లు, స్లీపింగ్ బ్యాగులు, దుప్పట్లు, ఆహారం, నీటి శుద్ధి చేసే పరికరాలు, సౌర దీపాలు, జనరేటర్ సెట్లుతో పాటు మందులను పంపింది. ఈ మేరకు సహాయ సామగ్రిని సైనిక రవాణా విమానంలో కేంద్రం పంపింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హిండన్ వైమానిక దళ కేంద్రం నుంచి వైమానిక దళానికి చెందిన విమానం మయన్మార్ వెళ్లింది.

## మనమంతా టీడీపీ వారసులం

# - పెత్తందారులం కాదు చంద్రబాబు

- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు
- పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని వ్యాఖ్య
- తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని స్పష్టం
- భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు
- సంపద సృష్టించాలి, ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమన్నారు.




అమరావతి : పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురైనా తెలుగుదేశం ఎన్నడూ వెన్నుచూపలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 43 ఏళ్లుగా సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్?లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు పసుపు జెండాను ఆవిష్కరించారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడిన చంద్రబాబు తెలుగువారు ఉన్నంతవరకు పార్టీ ఉంటుందని ఉద్ఘాటించారు. మిగతా..2లో

## సూర్యప్రతాపం -రాష్ట్రంలో పెరిగిన వేడి - అడుగు బయట పెడితే సెగలే

- హీట్ వేవ్స్ ప్రభావంతో రాష్ట్రంలో఼ ఠారెత్తిస్తున్న ఉష్ణోగ్రతలు
- కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

అమరావతి: : వడగాలుల ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. దీంతో ఆంధ్రప్రదేశ్?లో టెంపరేచర్స్ క్రమంగా పెరుగుతున్నాయని ఐఎండీ తెలిపింది. సాధారణం కంటే 4 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ఇలా అన్ని ప్రాంతాల్లోనూ సగటు ఉష్ణోగ్రతల తీవ్రత 40 డిగ్రీలకు పైగానే నమోదవుతోంది. ఏపీలోని 156కు పైగా ప్రాంతాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత రికార్డైంది.



ఏపీ వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్రస్థాయి వడగాల్పులు, 233 చోట్ల వడగాలులు వీచే అవకాశముందని రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో -6 మండలాలు, విజయనగరం-9, పార్వతీపురం మన్యం -12, అల్లూరి సీతరామరాజు-3, కాకినాడ-3, తూర్పుగోదావరిలో-2 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే శ్రీకాకుళం జిల్లాలో -19, విజయనగరం-16, పార్వతీపురం మన్యం-2, అల్లూరి సీతారామరాజు-8, విశాఖపట్నం-3, అనకాపల్లి-16, కాకినాడ-15, కోనసీమ-12, తూర్పుగోదావరి-17, పశ్చిమగోదావరి-10, ఏలూరు-17, కృష్ణా -15, ఎన్టీఆర్-12, గుంటూరు-17, బాపట్ల-8, పల్నాడు-24, ప్రకాశం-9,

# సూర్య ప్రతాపం -రాష్ట్రంలో పెరిగిన వేడి

## - అడుగు బయట పెడితే సెగలే

మొదటి పేజీ తరువాయి

నెల్లూరు-1, తిరుపతి-2 మండలాల్లో మొత్తంగా 223 మండలాల్లో హీట్ వేవ్స్ వీస్తాయని వివరించింది. ఇక ఆదివారం నాడు 85 మండలాల్లో హీట్ వేవ్స్ ప్రభావం ఉంటుందని అంచనా వేస్తోంది. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత రికార్డైంది. ఎస్?కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీలు, కర్నూలు జిల్లా కొసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలలో 41 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, పలనాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇక ఏప్రిల్, మే నెలల్లో మండే సూర్యుడి భగభగలు అందరికీ తెలిసిందే.

# రికార్డులు సృష్టించాలన్నా, ఆ రికార్డులు బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని పార్టీ అధినేత చంద్రబాబుకు ప్రతిపాదించారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. రెడ్ బుక్ పేరు వింటనే కొందరికి గుండెపోటు వస్తోందని, ఇంకొందరు బాత్?రూమ్?ల్లో జారిపడుతున్నారని విమర్శించారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలసికట్టుగా పని చేద్దామని శ్రేణులకు లోకేశ్? పిలుపునిచ్చారు.

### పీకపై కత్తిపెట్టినా సరే 'జై తెలుగుదేశం' నినాదమే: నారా చంద్రబాబు

'రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా, ఆ రికార్డులు బద్దలు కొట్టాలన్నా అది కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తొడగొట్టాయి. అవి తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. ఆయనే విష్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్?. టీ.ఆర్. కేంద్రప్రభుత్వాలు శాసించే అవకాశాలు వచ్చినా రాష్ట్ర ప్రయోజనాల మేరకు పని చేశాం. తెలుగుదేశం పార్టీ జెండా పీకేస్తారని ఎంతో మంది అన్నారు. అలాంటివాళ్లు ఈ రోజు అడ్రస్? లేకుండా పోవడం మనం చూస్తున్నాం. క్లైమోర్?మైన్?కే భయపడని పార్టీ మనది ఈ కామెడీ పీస్?లకు మనం భయపడతామా. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్షం పోతుందన్న వ్యక్తికి నేడు ఆ స్థానం కూడా దక్కకుండా చేసిన ఘనత మనది. తెలుగుదేశం పార్టీ ఎన్నో ఏళ్లు కొనసాగాలి దాని కోసం యువరక్తం కావాలి.

# ఒవైసీ లాంటి వాళ్లు 100 మంది వచ్చినా ఆ బిల్లు ఆగదు: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ బోర్డు బిల్లుపై మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ బిల్లును మతపరమైన కోణంలో చూడటం సరికాదని బండి సంజయ్ అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు పేరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసని అన్నారు. కరీంనగర్‌లో ఒక పేద వ్యక్తి ఇల్లు నిర్మించుకుంటే, అది వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అధికారులు అనుమతులు రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి తాత ముత్తాతలు కూడా అదే ఇంట్లో నివసించారని తెలిపారు. ఈ బిల్లుకు మతం రంగు పులిమి కొందరు కుహనా లౌకికవాదులు, ఒవైసీ అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం తాను ఎన్నో పోరాటాలు చేశానని, ఆ సందర్భాలలో తాను జైలుకు వెళితే న్యాయవాదులు తనను బయటకు తీసుకువచ్చారని బండి సంజయ్ అన్నారు. కోర్టు ముందు చెట్లు తొలగించినందుకు, పాకిస్థాన్-భారత్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ జెండాలు పట్టుకున్న వారిపై పోరాడిన సమయంలోనూ తాను జైలుకు వెళ్లానని ఆయన గుర్తు చేశారు.

# హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌తో భట్టి విక్రమార్క సమావేశం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి



విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోన్న నేపథ్యంలో 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ భాగస్వామ్యంతో ఆర్థికంగా లాభదాయకమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్‌తో పోలిస్తే జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతుండగా, జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గుతోందని ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో జీవనదులు అధికంగా ఉండటం వల్ల ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరాయంగా జల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు వీలు కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

సూర్యాపేట : సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. ఇవాళ(శనివారం) మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం: ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన సీతారామ ప్రాజెక్ట్ రైతాంగానికి సాగునీరు ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణకు రాజీవ్ కెనాల్‌కు అడగ్గానే నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. భద్రాద్రి రామాలయం విస్తరణ పనులకు రూ.34 కోట్లు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. మైన్స్ ఇంజినీరింగ్ కాలేజ్‌ను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికు ప్రతిపాదన చేశామని గుర్తుచేశారు. రెండు, మూడు రోజుల్లో యూనివర్సిటీ జీవో వస్తుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపామని అన్నారు. ఉగాది పర్వదినాన వేంసూరు మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది

మొదటి పేజీ తరువాయి

అమరావతి : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను ఆ పార్టీ ఎంపీలు దిల్లీలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో నిర్వహించిన వేడుకల్లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహా టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ "ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు దార్శనికత, లోకేశ్ పట్టుదల, కార్యకర్తల కష్టం వల్ల టీడీపీ దేశంలోనే కీలకపాత్ర పోషించే స్థితికి చేరింది. ఎలాంటి కష్టాలు వచ్చినా టీడీపీ తట్టుకొని నిలబడింది. చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళ్తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ తెలుగుదేశం. తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది. ఎన్నో సవాళ్లు, కష్టాలను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. దేశ రాజకీయాల్లోనే టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది. తెలుగువాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చేర్చుకుంటోంది. విజన్ -2047 స్వర్ణాంధ్రతో కొత్త అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. 9 నెలల కాలంలో రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు కొత్త వెలుగు చూస్తున్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాం. కార్యకర్తలే పార్టీని నడిపించే రథసారథులు" అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం : రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. టీడీపీ



నేతలు, శ్రేణులు టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలు వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని అన్నారు. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని చంద్రబాబు కొనియాడారు.

# మనమంతా టీడీపీ వారసులం - పెత్తందారులం కాదు చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

వాళ్లంతా కాలగర్భంలో కలిసిపోయారు: తెలుగుదేశం వారసత్వాన్ని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. టీడీపీని లేకుండా చేస్తామన్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కార్యకర్తలు కేవలం కాగితాలు ఇస్తే పదవులు రావని, క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. పసుపు సైన్యానికి పాదాభివందనం: పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి సీఎం చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా, తెలుగు వారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా, ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా అని కొనియాడారు. రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా అని ప్రశంసించారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు తెలిపారు. చెడును శిక్షించకపోతే మంచిని కాపాడలేం: ప్రతీ కులానికి న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ లేని సంస్కృతి గత 5 ఏళ్లలో చూశామన్నారు. ఆస్తుల విధ్వంసం జరిగినా, రాజకీయ హత్యలు చేసినా, ఆర్థిక మూలాలు దెబ్బతీసినా కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. మంచికి మంచిగా ఉండే మనం, తప్పు చేసి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఉపేక్షించమని చంద్రబాబు హెచ్చరించారు. చెడును శిక్షించకపోతే



మంచిని కాపాడలేమని అన్నారు. తెలుగుదేశం పార్టీకి తిరుగేలేదు: కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి తిరుగేలేదని తెలిపారు. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామన్నారు. ప్రజల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. పేదరికం లేని సమాజం కోసం: రాష్ట్ర జనాభాను పెంచుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కనీసం ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా దంపతులు ఆలోచన చేయాలని కోరారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి-బంగారు కుటుంబం తీసుకొస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి, ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమన్నారు. అట్టడుగున ఉన్నవారిని సంపన్నులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తే తెలుగుదేశం పార్టీకి తిరుగు ఉండదని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు.

# బీసీల జనాభా తగ్గించారు.. రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్

మొదటి పేజీ తరువాయి

కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ జాగృతి , యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో ఇవాళ(శనివారం) బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. రౌంట్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

### ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి..

కాంగ్రెస్ చేసిన కులసర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాలు, కులాల వారీగా రేవంత్ ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.

### బీఆర్ఎస్ హయాంలో బీసీలకు పెద్దపీట..

పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా



ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ, 58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవులు ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 50 శాతం పరిమితి మించింది కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# మయన్మార్?కు 15 టన్నులు సహాయ సామగ్రి- అండగా ఉంటామని మోదీ హామీ

మొదటి పేజీ తరువాయి

### అండగా ఉంటామని మోదీ హామీ

అంతకుముందు మయన్మార్, థాయ్‌లాండ్‌లను వణికించిన భూకంపాలపై ప్రధాని నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆ రెండు దేశాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లలో భూకంప పరిస్థితులపై ఆందోళనగా ఉందని, అక్కడి ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ మాధ్యమంలో పోస్ట్ చేశారు. ఆ రెండు దేశాలకు అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సహాయక చర్యలపై మయన్మార్, థాయ్‌లాండ్‌లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కేంద్ర విదేశాంగ శాఖను కోరినట్లు మోదీ తెలిపారు. అయితే, శుక్రవారం నిమిషాల వ్యవధిలోనే సంభవించిన రెండు భారీ భూకంపాలు మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల్లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఇప్పటి వరకు 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అక్కడి అధికారులు చెబుతున్నారు. మరోవైపు వందలాది మంది గాయపడగా, బహుళ అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. దీనికి




సంబంధించిన వీడియోలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని మాండలే నగరంలో అత్యధికంగా ప్రాణ నష్టం జరిగింది. రెండు భూకంపాల కేంద్ర స్థానాలూ మయన్మార్‌లోని మాండలే నగరానికి సమీపంలోనే ఉండడమే ఇందుకు కారణం. ఇంకా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. రెండు దేశాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు వివిధ ప్రాంతాల్లో ఆత్యయిక పరిస్థితిని విధించాయి. ఈ భూప్రకంపనల ప్రభావం భారత్‌తో పాటు చైనా, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ కనిపించింది.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# సుంకాల పోరులో ఇదీ మన కర్తవ్యం

ప్రపంచ దేశాలు ఆధునిక పైడ్ పైపర్ (సుప్రసిద్ధ జర్మన్ జానపద గాథలో వేణువు ఊది పిల్లలను వెంటబెట్టుకుని వెళ్లిన వ్యక్తి)ను అనుసరిస్తాయా లేదా అనేది ఏప్రిల్ 2, 2025న, ఆ తరువాత రోజుల్లో మనకు తెలుస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించనున్న సుంకాల సమరం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. లక్ష్యంగా పెట్టుకున్న ఇతర దేశాల నుంచి దిగుమతి అయిన సరుకులపై అమెరికా, శిక్షాత్మక సుంకాలు విధిస్తే, ఆ చర్య ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో) నిబంధనలను, బహు పక్షీయ వ్యాపార ఒడంబడికలను, అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలను ఉల్లంఘించడమే అవుతుంది. అయితే అమెరికా 47వ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చట్టాలను %-%అమెరికావి అయినా, ఇతర దేశాలవి అయినా%-% కించిత్ కూడా లెక్క చేసే వ్యక్తి కాదు. అసలు ఆయనకు ఆయనే ఒక చట్టం కదా. తన మాటను అందరూ ఒక శిలా శాసనంగా పాటించాలని ఆయన ఆశిస్తారు. శిక్షాత్మక సుంకాల విధింపునకు ట్రంప్ కొన్ని 'టార్గెట్' దేశాలను గుర్తించారు. ఆ దేశాల నుంచి ఎంపిక చేసుకున్న దిగుమతి సరుకులపై పెద్ద ఎత్తున సుంకాలు విధిచేందుకు ఆయన సంకల్పించారు. ఇందుకు ట్రంప్ గుర్తించిన దేశాల జాబితాలో భారత్ కూడా ఉన్నది. దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశించి, దేశి సరుకులతో పోటీ విదేశీ వస్తువులకు అవరోధాలు కల్పించేందుకు ఉద్దేశించినవే సుంకాలు. ఈ లక్ష్య పరిపూర్తికి సుంకాల (అంటే కస్టమ్స్ సుంకాలు)తో పాటు మరికొన్ని ఇతర పన్నులు (యాన్టి%-%డంపింగ్ డ్యూటీ అందుకొక ఉదాహరణ) కూడా విధించడం పరిపాటి. ప్రత్యేక పరిస్థితులలో వీటిని విధించడం ప్రతి దేశంలోను జరుగుతుంది. అయితే ఈ సుంకాలు లేదా పన్నులను సవాల్ చేయడమనేది సంబంధిత దేశీయ న్యాయస్థానాలలో మాత్రమే జరగాలి. కాగా అన్ని దేశాలలోను న్యాయస్థానాలు విదేశీ ఎగుమతిదారుల కంటే దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడేందుకు అధిక ప్రాధాన్యమిస్తాయని మరి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు సరుకుల నాణ్యతా ప్రమాణాల పరిరక్షణ, ప్యాకేజింగ్ ప్రమాణాలు, పర్యావరణ సంబంధిత మార్గదర్శకాలు పేరిట సుంకాలేతర అవరోధాలూ అమల్లో ఉంటాయి. ఈ స్వీయ లేదా స్వార్థ ప్రయోజనాన్నే సంరక్షణవాదంగా పరిగణిస్తారు. 'స్వయం సమృద్ధి' లేదా 'స్వావలంబన'కు దోహదం చేసే మార్గాలలో ఒకటి సంరక్షణవాదం. ఈ సంరక్షణవాదాన్ని దేశ భక్తిగా తికమక పడకూడదు. 'స్వయం సమృద్ధి' వాదాన్ని ఆధునిక అర్థశాస్త్రం. అనుభావిక రుజువులు తిరస్కరించాయి. స్వయం సమృద్ధి అనేది ఒక మిథ్య. ఏ దేశమూ తన ప్రజలు ఆకాంక్షిస్తున్న, వినియోగిస్తున్న సరుకులు, సేవలు అన్నిటినీ ఉత్పత్తి చేయలేదు దేశీయ పరిశ్రమల సంరక్షణకు ప్రాధాన్యమిచ్చే దేశం అల్ప ఆర్థికాభివృద్ధిని మాత్రమే సాధిస్తుంది. పెట్టుబడులను స్వల్పస్థాయిలో మాత్రమే సమకూర్చుకోగలుగుతుంది. నాసిరకం సరుకులను మాత్రమే ఉత్పత్తి చేయగలుగుతుంది. తమ అభిరుచులకు అనుగుణంగా సరుకులను ఎంపిక చేసుకునేందుకు ప్రజలకు అవకాశముండదు. ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు అందే సేవలు నాణ్యమైనవిగా ఉండవు. సంరక్షణవాద విధానాలు కాక, స్వేచ్ఛా విపణి విధానాలే ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదనశక్తులని గత యాభై సంవత్సరాల చరిత్ర నిర్ణయాత్మకంగా నిరూపించింది. ప్రపంచ సంపన్న దేశాలన్నీ పోటీదాయక ఆర్థిక విధానాలను, స్వేచ్ఛా వాణిజ్య పద్ధతులనూ అనుసరించినవే. భారత్ నాలుగు దశాబ్దాల పాటు సంరక్షణ విధానాలను అనుసరించింది. దిగుమతులపై ఆంక్షలు విధించింది. ఫలితంగా మన ఎగుమతులు పరిమితమయ్యాయి. అంతకంతకూ కుదించుకు పోయాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగం ఉన్నది. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్' అన్న ఉన్నతాధికారి ఆధ్వర్యంలో పలువురు అధికారులు, ఉద్యోగులు ఆ విభాగంలో ఉన్నారు. అయితే ఒక ప్రశ్నను ఎవరూ లేవనెత్తలేదు: 'దిగుమతులపై నియంత్రణకు ఒక ప్రధానాధికారి ఉండడం అర్థం చేసుకోదగిన విషయమే. అయితే ఎగుమతుల నియంత్రణకు ప్రధానాధికారి ఎందుకు?'. విదేశీమారక ద్రవ్యం ఎంతగానో అవసరమున్న దేశంలో ఎగుమతులపై నియంత్రణకు ప్రత్యేకంగా ఒక ఉన్నతాధికారి ఎందుకు? ఈ ప్రశ్నను ఎవరూ అర్థం చేసుకోలేదు. 1991లో ఆర్థికమంత్రిగా డాక్టర్ మన్మోహన్‌సింగ్ నియమితులయ్యారు. ఆయన ఆర్థిక విధానాలు సంరక్షణవాదాన్ని త్యజించేందుకు దారితీశాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమయింది. 1991%-%92లో ప్రకటించిన కొత్త విదేశీ వాణిజ్య విధానం కాలం చెల్లిన వాణిజ్య నిబంధనలకు స్వస్తి చెప్పింది. భారత్ స్వేచ్ఛా వాణిజ్య విధానాలను పూర్తిగా అనుసరించడం ప్రారంభించింది. సంరక్షణ విధానాలు గతించిన చరిత్రగా మారిపోయాయి. ఆంక్షలను తొలగించారు. నియమ నిబంధనలను సరళీకరించారు. దిగుమతులపై సుంకాలను క్రమేణా తగ్గించారు. భారతీయ పారిశ్రామికవేత్తలకు విదేశీ పారిశ్రామిక వేత్తల నుంచి పోటీ ఎదురయింది. ఈ పోటీలో దేశీయ పారిశ్రామికవేత్తలు అద్భుత విజయాలు సాధించారు. ప్రపంచీకరణ విధానాలతో దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రయోజనాలు అపరిమితంగా సమకూరాయి. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు భారత్ మళ్లీ సంరక్షణవాదాన్ని అనుసరించడం ప్రారంభమయింది. స్వయం సమృద్ధి ఒక విచిత్ర పేరు%-%ఆత్మ నిర్భరత%-% ను సంతరించుకున్నది! ప్రపంచం ఎంతో మారిపోయిందన్న సత్యాన్ని గుర్తించడంలో మోదీ ప్రభుత్వం విఫలమయింది.

# పెను ఉత్పాతం





భూమిని గురించి చెబుతూ ప్రఖ్యాత కవి దేవిప్రియ అది 'మధ్యమధ్యలో మతిభ్రమించే/ మహోన్మాదురాలు మాతృమూర్తి' అంటారు. సకల సంపదలకూ పుట్టిల్లయిన నేలతల్లి ఎందుకని ఆగ్రహించింది. శుక్రవారం మయన్మార్‌లో రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపాల పరంపర మయన్మార్, థాయ్‌లాండ్‌లను తీవ్రంగా దెబ్బతీయగా... మయన్మార్ ఇరుగు పొరుగు నున్న భారత్, చైనాలను భూప్రకంపనలు వణికించాయి. ఈశాన్య భారత్, బెంగాల్, ఢిల్లీ తదితర చోట్ల ప్రకంపనలు కనబడగా, చైనాలో యునాన్, సిచువాన్ ప్రాంతాలు దీని బారినపడ్డాయి. ఈ భూప్రకంపం ఒక్కసారిగా జనజీవనాన్ని తలకిందులు చేసింది. మృతులెందరన్న లెక్క వెంటనే తేలడం కష్టం. ఎందుకంటే కోటి 70 లక్షల జనాభాగల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఆకాశా న్నంటే భవనాలు చాలా వున్నాయి. వాటిల్లో అనేకం నేలమట్టమయ్యాయి. వేలాదిమంది ఇరుక్కుపోయారు. వర్తక, వాణిజ్య, ఉత్పాదక కార్యకలాపాలు ముమ్మరంగా సాగే వేళ భూకంపం రావటం ప్రాణనష్టాన్ని పెంచివుండొచ్చన్న అంచనాలున్నాయి. మయన్మార్‌లో సైనిక పాలనవల్ల పరిస్థితి తీవ్రత తెలియటం లేదంటున్నారు. అయితే భూకంప కేంద్రం ఆ దేశంలోని రెండో పెద్ద నగరమైన మాండలేకు సమీపంలో వుండటం, భూగర్భంలో 20%-% 30 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభ వించటాన్నిబట్టి నష్టం ఎక్కువుంటుందన్నది భూభౌతిక శాస్త్రవేత్తల అంచనా. నిరంతర ఘర్షణలతో అట్టుడుకుతున్న ఆ దేశంలో ఇప్పటికే 30 లక్షలమంది కొంపా గోడూ వదిలి అత్యంత దుర్భరమైన స్థితిలో బతుకీడుస్తున్నారు. ఒక్కో పట్టణం ఒక్కో సాయుధ ముఠా గుప్పిట్లో వుంది. ఇవిగాక సైన్యం అడపా దడపా వైమానిక దాడులు చేస్తోంది. ఈ భూకంపం ఆ దేశ జనాభాలో మూడోవంతుమందిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం వున్నదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. మిగిలిన వైపరీత్యాలు విరుచుకుపడే ముందు ఏదో రకమైన సూచనలందిస్తాయి. జాగ్రత్త పడటానికి కాస్తయినా వ్యవధినిస్తాయి. కానీ భూకంపాలు చెప్పా పెట్టకుండా విరుచుకుపడతాయి. రెప్పపాటులో సర్వం శిథిలాల కుప్పగా మారుతుంది. అపార ప్రాణనష్టం వుంటుంది. తప్పించు కున్నవారిని సైతం తీవ్ర భయోత్పాతం వెన్నాడుతుంది. భూమి లోలోతు పొరల్లో అనునిత్యం మార్పులు సంభవిస్తూనే వుంటాయి. భూభౌతిక శాస్త్రవేత్తలు చెబుతున్నదాన్నిబట్టి భూగర్భం ఏడు పలకలుగా విడివడి వుంటుంది. వీటిల్లో వచ్చే కదలికలూ, అవి తీసుకొచ్చే రాపిడులూ పర్యవసానంగా ఆకస్మికంగా శక్తి విడుదలవుతుంటుంది. ఆ శక్తి తరంగాల రూపంలో భూ ఉపరితలానికి చేరుతుంది. అది భూకంపం రూపంలో వ్యక్తమవుతుంది. భూకంపం మనిషి జ్ఞానాన్ని పరిహసించే ప్రకృతి విపత్తు. ఖగోళంలో మానవుడు సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదు. అక్కడ జరిగే పరిశోధనలు అన్నీ ఇన్నీ కాదు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 2018లో ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ నిరుడు డిసెంబర్ 24న సూర్యుడి ఉపరితలానికి 60 లక్షల కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించింది. ఇది అత్యంత సమీపం వరకూ వెళ్లినట్టు లెక్క. కానీ కాళ్లకింద పరుచుకున్న భూమి లోలోతు పొరల్లో ఏం జరుగుతున్నదో ఆరా తీయటంలో వైఫల్యాలే ఎదురవుతున్నాయి. భూకంపాలపై సాగుతున్న పరిశోధనలు గతంతో పోలిస్తే ఎంతో కొంత ప్రగతి సాధించాయనే చెప్పాలి. ఫలానాచోట భూకంపం రావొచ్చని చెప్ప గలిగే స్థాయి వచ్చింది. కానీ అది నిర్దిష్టంగా ఎప్పుడు, ఎక్కడ వస్తుందో చెప్పటం మటుకు సాధ్యం కావటం లేదు. ఏడెనిమిదేళ్ల క్రితం దక్షిణ కాలిఫోర్నియా, దక్షిణమధ్య అలస్కా ప్రాంతాల్లో చాలా తక్కువస్థాయి ప్రకంపనలు నమోదైనప్పుడు భూ పొరల్లో ఏదో జరుగుతున్నదని, భూకంపం వచ్చే ప్రమాదమున్నదని శాస్త్రవేత్తలు ఊహించారు. ఆ తర్వాత ఉత్పాతం చోటుచేసుకుంది. అయితే సంభావ్యతను 85 శాతం వరకూ ఊహించవచ్చుని, నిర్దిష్ట సమయాన్ని చెప్పటం అసాధ్యమనిఅంటున్నారు. ఇందులో చిక్కేమంటే... ముందే చెబితే జనం భయాందోళనల్లో కాలం వెళ్లదీస్తారు. ఆర్థిక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆ తర్వాత అంచనాలు తప్పితే అనవసర భయాందోళనలు సృష్టించారని శాస్త్రవేత్తలను తప్పుబడతారు. ప్రకృతిని గౌరవించటం నేర్చుకోనంతవరకూ ఇలాంటి వైపరీత్యాలు తప్పవు. వాతావరణ కాలుష్యం, నానాటికీ పెరుగుతున్న భూతాపం, అడవుల విధ్వంసం, అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా కొండలు తొలిచి రైలు, రోడ్డు మార్గాలు నిర్మించటం, జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం వంటివి ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. ఇవన్నీ సముద్ర మట్టాలు పెరగటానికీ, వరదలకూ దారితీసి భూమి లోలోపలి పొరలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముప్పును వేగవంతం చేస్తున్నాయి. ఎంఐటీ శాస్త్రవేత్తలు జపాన్‌లోని నోటో ద్వీపకల్పంలో సాగించిన పరిశోధనల ఫలితాలు దీన్నే చాటు తున్నాయి. 2020కి ముందు అక్కడ ఒకటీ అరా వచ్చే భూకంపాలు స్వల్పస్థాయిలోవుంటే... ఆ తర్వాతి కాలంలో వాటి సంఖ్య పెరగటంతోపాటు తీవ్రత ఎక్కువ కావటాన్ని వారు గమనించారు. ఇదంతా అక్కడి వాతావరణ మార్పులవల్లేనని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిశోధనలు ప్రభు త్వాల కళ్లు తెరిపించాలి. అభివృద్ధి పేరుతో అమలవుతున్న నమూనాలను మార్చుకోవాలి. అలాగే భూకంపాలు వాటికవే ప్రాణాలు తీయవు. బలహీనమైన కట్టడాలు, బహుళ అంతస్తుల భవనాలు ముప్పునుంచి బయటపడే మార్గాలను మూసేస్తున్నాయి. ఇలాంటి నిర్మాణాలకు అనుమతు లిచ్చేటపుడు ప్రభుత్వాలు ఈ అంశాలను గమనంలోకి తీసుకోవటం అవసరం.

# భారత బంగ్లాల మధ్య సంబంధాలు



నిరుడు ఆగస్టులో జరిగిన తిరుగుబాటులో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నప్పటి నుంచీ భారత బంగ్లాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనుస్‌కు లేఖ రాయటం ఆహ్వానించదగ్గ పరిణామం. బంగ్లా జాతీయ దినోత్సవం సందర్భంగా త్యాగాల పునాదులపై నిర్మితమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. పదిహేనేళ్లు పాలించిన హసీనా మత ఛాందసుల్ని అదుపులో పెట్టడంలో సాధించిన విజయాలు ప్రశంసనీయమైనా, రిగ్గింగ్‌తో విజయాన్ని చేజిక్కించుకోవటం, విపక్ష నేతలను ఏళ్ల తరబడి జైళ్లపాలు చేయటం వంటి ధోరణుల్ని ఎవరూ జీర్ణించుకోలేక పోయారు. తిరుగుబాటు జరి గాక, జనం పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయింది. హసీనా పార్టీ అవామీ లీగ్ నేత లపైనా, కార్యకర్తలపైనా దాడులతో పాటు ఆ పార్టీకి మద్దతు పలికారంటూ పలువురి ఆస్తుల్ని ధ్వంసం చేయటం మితిమీరింది. ఈ అరాచకం ఆపకపోగా అంతా సవ్యంగా ఉందంటూ యూనుస్ దబాయింపులకు దిగారు. మతఛాందసులది పైచేయి అయి మహిళలపైనా, మైనారిటీ హిందూ వర్గంపైనా దాడులకు పూనుకుంటున్నా... వివిధ ప్రాంతాల్లో హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు బాగా పెరిగినా అదంతా తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. గత డిసెంబర్‌లో ఆ దేశాన్ని సందర్శించిన మన విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ నేరాలకు సంబంధించిన సాక్ష్యాధారాలను బంగ్లా విదేశాంగ సలహాదారు మహమ్మద్ తౌహిద్ హుస్సేన్‌కు అందజేశారు. భౌగోళిక రాజకీయ కోణంలో బంగ్లాదేశ్‌తో చెలిమి భారత్‌కు చాలా అవసరం. అది చిన్న దేశమే అయినా దానితో మనకు 4,096 కిలోమీటర్ల మేర సరిహద్దువుంది. ఇందులో నదీ పరీవాహక ప్రాంతం వేయి కిలోమీటర్లపైన ఉంటుంది. తాగునీటికైనా, సాగునీటికైనా తీస్తా నదీజలాలు ఆ దేశానికి ప్రాణప్రదమైనవి. ఆ నది ప్రవహించే 315 కిలోమీటర్లలోనూ 130 కిలోమీటర్లు బంగ్లాదేశ్ భూభాగంలోనే ఉంటుంది. పశ్చిమబెంగాల్‌లోని గజల్‌డోబా బరాజ్ వల్ల భారీ మొత్తం జలాలు ఆ రాష్ట్రానికే పోతాయని, తమకు మిగిలేది అతి తక్కువని బంగ్లా వాదిస్తోంది. ఆ జలాల్లో తమకు 50 శాతం వాటా ఇవ్వాలని కోరుకుంటోంది. చివరకు కనీసం తొలి దశలో 25 శాతం ఇస్తే చాలని రాజీ కొచ్చింది కూడా. కానీ మమత అందుకు కూడా ససేమిరా అన్నారు. వాస్తవానికి 2011లో నాటి యూపీఏ ప్రధాని మన్మోహన్ సింగ్ తీస్తా నదీజలాల పంపకంపై బంగ్లాతో సూత్రప్రాయంగా అంగీకారానికొచ్చారు. ఒప్పందం రూపొందింది. కానీ అప్పుడు కూడా పశ్చిమ బెంగాల్ సీఎంగా వున్న మమతా బెనర్జీ యూపీఏ భాగస్వామి కావటం, ఆ ఒప్పందానికి ఆమె ససేమిరా అనటంతో చివరి నిమిషంలో ఆగిపోయింది. ఫెనీ జలాల విషయంలోనూ ఇలాంటి పీటముడే పడింది. నదీజలాల అంశం తప్ప ఇతరేతర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు బాగుండేవి. భారత్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నదని, తమ ప్రయోజనాలను బేఖాతరు చేస్తున్నదని బంగ్లా ప్రజానీకంలో చాన్నాళ్ల నుంచి అసంతృప్తి వుంది. దానికితోడు హసీనాకు భారత్ గట్టి మద్దతుదారుగా ఉండటంవల్లే ఆమె ఇష్టారాజ్యం సాగిందని, లక్షలాదిమంది తమ కార్యకర్తలను జైళ్లలో పెట్టారని విపక్షాల ఆరోపణ. ఈశాన్య భారత్‌లో తరచు హింసాత్మక చర్యలకు పాల్పడుతూ బంగ్లాదేశ్ శిబిరాల్లో తలదాచుకునే మిలిటెంట్లను ఆమె హయాంలో భారత్‌కు అప్పగించేవారు. ఇది కూడా అక్కడి ఛాందసవాదులకు మింగుడుపడలేదు. అయినా ఇరు దేశాలూ ఉమ్మడిగా ఎదుర్కొనాల్సిన సమస్యలూ ఉన్నాయి. ఉదాహరణకు టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మించతలపెట్టిన మెడాగ్ జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్దది కాబోతోంది. అది మనతోపాటు బంగ్లాదేశ్ ప్రయోజనాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. బంగ్లా సాగు అవసరాల్లో 55 శాతం బ్రహ్మపుత్ర నదీజలాలు తీరుస్తాయి. చైనాలోని టిబెట్‌లో యార్లుంగ్ సాంగ్పోగా మొదలై మన దేశంలో ప్రవేశించేసరికి బ్రహ్మపుత్ర అయి, బంగ్లాలో అది జమునా నదిగా మారుతుంది. ప్రస్తుత బంగ్లా వాటా జలాల్లో 5 శాతం తగ్గినా సాగు ఉత్పత్తులు 15 శాతం పడిపోతాయని మూడేళ్ల క్రితం బంగ్లా పర్యావరణ శాఖ అంచనా వేసింది. బరాజ్ నిర్మిస్తున్న ప్రాంతం భూకంపాలపరంగా ప్రమాదకరమైనది. భూ అంతర్భాగంలోని టిబెట్ పలక చురుగ్గా ఉండటమే ఇందుకు కారణం. దీనిపై ఇప్పటికే మన దేశం చైనాకు ఆందోళనను తెలియజేయగా, బంగ్లాదేశ్ సైతం ఆ బరాజ్ ప్రభావంపై రూపొందించిన నివేదికలు తమకందించాలని ఆ దేశానికి లేఖ రాసింది. బంగ్లా విముక్తి దినోత్సవంపై ప్రస్తుత పాలకులకు అంత పట్టింపు లేదు. హసీనా పతనానికి దారితీసిన ఉద్యమానికి నాయకత్వం వహించి, ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న విద్యార్థులు తమది తటస్థ దేశంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆ ఆశయంతో గణతాంత్రిక్ ఛాత్ర సంగ్సద్ (ప్రజాతంత్ర విద్యార్థి మండలి) పేరిట గత నెలలో పార్టీ స్థాపించారు. అయితే ఛాందస వాదులు దీన్ని ఎంతవరకూ సాగనిస్తారో తెలియదు. దేశాన్ని మళ్లీ తూర్పు పాకిస్తాన్‌గా మార్చాలని వారు తహతహలాడుతున్నారు. ఇస్లామిక్ సంప్రదాయాలను అమలు చేయాలని చూస్తున్నారు. వచ్చే నెల 2 నుంచి 4 వరకూ బ్యాంకాక్‌లో జరగబోయే బంగాళాఖాత దేశాల ఆర్థిక సహకార సంఘం బిమ్‌స్టెక్ సమావేశం సందర్భంగా మోదీతో భేటీకి బంగ్లా ఆసక్తి చూపుతోంది. తాజా పరిణామంతో అది సాకారమైతే మళ్లీ ఇరు దేశాల స్నేహసంబంధాలూ పట్టాలెక్కుతాయి.

# అవకాశాల మడిలో లాభాల సాగు!



భారతీయులకు ఆహార భద్రత కల్పించడానికి, రైతుల ఆదాయాలను పెంచడానికి, గ్రామసీమల అభివృద్ధికి వ్యవసాయ రంగమే ఆధారం. రైతులు ఆహార ధాన్యాలతోపాటు పండ్లూ, కూరగాయల సాగును చేపట్టడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు. పండ్లూ, కూరగాయలను శుద్ధి చేసి మార్కెట్‌కు అందించడం వల్ల దండిగా ఆదాయాలు పొందవచ్చు. సాగు నష్టాలనూ తప్పించుకోవచ్చు. భారతీయులకు ఆహార భద్రత కల్పించడానికి, రైతుల ఆదాయాలను పెంచడానికి, గ్రామసీమల అభివృద్ధికి వ్యవసాయ రంగమే ఆధారం. రైతులు ఆహార ధాన్యాలతోపాటు పండ్లూ, కూరగాయల సాగును చేపట్టడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు. పండ్లూ, కూరగాయలను శుద్ధి చేసి మార్కెట్‌కు అందించడం వల్ల దండిగా ఆదాయాలు పొందవచ్చు. సాగు నష్టాలనూ తప్పించుకోవచ్చు. ప్రపంచంలో పండ్లూ కూరగాయల ఉత్పత్తిలో భారతదేశం రెండో స్థానంలో నిలుస్తున్నా, కోతల తరవాత నష్టం 30 నుంచి 40 శాతం వరకు ఉంటోంది. దీనివల్ల ఆశించిన స్థాయిలో లబ్ధి చేకూరడం లేదు. పండ్లూ కూరగాయలను తెంపడంలో లోపాలు, వాటిని నిల్వచేసే వసతులు కొరవడటం ఇలాంటి నష్టాలకు కారణమవుతున్నాయి. ఇవి పచ్చి సరకు కావడంతో సత్వరమే మార్కెట్‌కు రవాణా చేయకపోతే త్వరగా చెడిపోతాయి. శీతల రవాణా వాహనాల కొరత ఈ నష్టాన్ని పెంచుతోంది. పండ్లూ కూరగాయలను శీతల గిడ్డంగుల్లో ఉంచి, ప్రాసెస్ చేయడం ద్వారా ఎగుమతులను పెంచుకోవచ్చు. భారత్‌లోని వేడి వాతావరణంలో వాటికి త్వరగా బ్యాక్టీరియా సోకి పాడవుతాయి. దేశంలో సువ్యవస్థిత మార్కెట్ వ్యవస్థ లేకపోవడమూ పెద్ద సమస్యగా ఉంది. అలాగే నవీన సాంకేతికతలు అందుబాటులో లేకపోవడమూ పండ్లూ కూరగాయల మార్కెటింగ్‌ను దెబ్బతీస్తోంది.

నాణ్యత కోసం...

మన దేశంలో పచ్చళ్లు పెట్టడం ద్వారా కూరగాయలు, పచ్చికాయలను దీర్ఘకాలం వాడుకోవడం ఎప్పట్నుంచో పాటిస్తున్న పద్ధతే. టమాటాలను ఎండలో పెట్టి ఒరుగులు చేయడం, పండ్ల తాండ్ర, రసాలు తయారు చేయడమూ మనవాళ్లకు తెలిసిన విద్యలే. టమాటా ఒరుగులకు దేశంలోనే కాదు, విదేశాల్లోనూ గిరాకీ పెరుగుతోంది. పండ్లూ కూరగాయల్లో నీటి శాతాన్ని పాక్షికంగా తగ్గించడం ద్వారా అవి చెడిపోకుండా ఎక్కువ కాలం నిల్వచేయవచ్చు. ఈ పాక్షిక నిర్జలీకరణ పద్ధతులను విరివిగా చేపట్టాలి. అతిశీతల పరిస్థితుల్లో పండ్లూ కూరగాయలను గడ్డకట్టించే ఫ్రీజ్ డ్రైయింగ్, వాక్యూం పద్ధతిలో ప్యాక్‌చేయడం కూడా సరకును ఎక్కువకాలం చెడిపోకుండా ఉంచుతాయి. వాటి నాణ్యతనూ, రుచినీ, పోషక విలువలను పదిలంగా కాపాడతాయి. భారత్ ఇలాంటి ఆధునిక పద్ధతుల్లో ఇప్పటికే ఉసిరి పొడిని తయారు చేసి మార్కెట్ చేస్తోంది. నిర్జలీకరించిన ఉల్లి రేకులనూ అందిస్తోంది. ఈ విధంగా ప్రాసెస్ చేసిన పండ్లకు, కూరగాయలకూ గిరాకీ పెరుగుతోంది. దేశవిదేశాల్లో మార్కెట్ విస్తరిస్తోంది. భారతదేశంలోని ఉష్ణ వాతావరణంలో పండ్లూ కూరగాయలను దూర ప్రాంతాలకు రవాణా చేసేటప్పుడు అవి దారిలోనే కుళ్లిపోతుంటాయి. ఈ సమస్యను అధిగమించడానికి ప్రత్యేక ప్యాకేజింగ్, వాక్యూం సీల్డ్ బ్యాగులను ఉపయోగించవచ్చు. శీతల గిడ్డంగుల వినియోగం, కాయలను పండ్లుగా మాగేలా చేసే ఛాంబర్లు, శీతల వాహనాల్లో రవాణా వంటి పద్ధతులు భారత్‌లో పెరుగుతున్నాయి. అరటి, మామిడి, టమాటాల మార్కెట్ విస్తరణకు ఇవి ఉపకరిస్తున్నాయి. అయితే ఆ పద్ధతులు చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో ఉండవు. ప్రభుత్వ ప్రోత్సాహం, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో వారిని ఆదుకోవచ్చు.

కాదేదీ వ్యర్థం

పండ్లూ కూరగాయలను ప్రాసెస్ చేసేటప్పుడు కొంతమేర వృథా అవుతుంది. ఆ వ్యర్థాలతో పోషక విలువలు కలిగిన న్యూట్రాసూటికల్స్‌ను, ప్రొటీన్, మినరల్ మాత్రలను తయారు చేయవచ్చు. దేశంలో నారింజ, బత్తాయి, మామిడి, యాపిల్, దానిమ్మ వంటి పండ్లతోపాటు టమాటా, క్యారట్ వంటి కూరగాయల తొక్కలను కూడా పారేస్తుంటారు. వ్యర్థమనుకున్న ఈ తొక్కల్లో కెరోటినాయిడ్స్, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్, పీచు పదార్థం, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. వీటినుంచి విటమిన్లు, మినరల్ మాత్రలను తయారు చేయవచ్చు. ఉదాహరణకు బత్తాయి, కమల, నారింజ పండ్ల తొక్కల నుంచి పీచు, సహజ యాంటీఆక్సిడెంట్లను రాబట్టవచ్చు. మిగిలిపోయిన టమాటా గుజ్జులోని లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్‌కు ఔషధ గుణాలున్నాయి. పాలీఫెనాల్స్ అధికంగా ఉండే మామిడి టెంకల నుంచి చర్మ ఆరోగ్య ఉత్పత్తులు తయారవుతాయి. రసం తీయగా మిగిలిన యాపిల్ గుజ్జు నుంచి ప్రీబయాటిక్ మందులు ఉత్పత్తి అవుతాయి. ఈ విధంగా పండ్లూ, కూరగాయల వ్యర్థాల నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు కావాల్సిన విలువైన పదార్థాలను రూపొందించి ఎగుమతులు పెంచుకోవచ్చు. ఈ సుస్థిర సేద్య పద్ధతులతో వ్యాపార లాభాలను ఆర్జించడంతోపాటు పర్యావరణ నష్టాన్నీ నివారించవచ్చు. ఆకలి బాధల నిర్మూలన, ఆరోగ్య రక్షణ, వాతావరణ మార్పుల నిరోధం వంటి ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు పండ్లు, కూరగాయల కోత తరవాత మిగిలే వ్యర్థాల సద్వినియోగం దోహదం చేస్తుంది.

పోషకాహార భద్రతకు...

ఆహార పంటలను ప్రాసెస్ చేసి అదనపు విలువను జోడించడం వల్ల రైతులకు మంచి ధర లభించి ఆదాయాలు పెరుగుతాయి. టమాటాలను కెచప్‌గా, పొడిగా, రసంగా మారిస్తే అవి దీర్ఘకాలం పాడవకుండా ఉంటాయి. చక్కటి ధర లభిస్తుంది. టమాటాలను వెంటనే అమ్మకపోతే కుళ్లిపోతాయి. కాబట్టి ప్రాసెస్ చేసి అమ్మితే ఏడాది పొడవునా మార్కెట్ లభిస్తుంది. యాపిల్, పైనాపిల్, బత్తాయి వంటి పండ్లతో జామ్‌లు, జ్యూస్‌లు తయారు చేసినా దేశవిదేశాల్లో ఏడాది అంతా గిరాకీ ఉంటుంది. సాగుదారులకు మరికొంత ఆదాయం లభిస్తుంది. ఇలా అదనపు విలువ జోడించడం వల్ల గ్రామాల్లో ఉపాధి అవకాశాలు, వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. భారతీయులకు పోషకాహారమూ అందించవచ్చు. చిన్నకారు రైతులు, మహిళలు, యువత, బలహీనవర్గాలు, దివ్యాంగులకు గ్రామాల్లోనే స్వయంఉపాధి కల్పించవచ్చు. ప్రధానమంత్రి కిసాన్ సంపద పథకం,



# ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

గిద్దలూరు పట్టణంలోని స్థానిక అన్న క్యాంటీన్ వద్ద ఈరోజు టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో ఎరిక్షన్ బాబు గారి ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మార్చి 29:** యర్రగొండపాలెం పట్టణంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సెంటర్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం టీడీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ జెండా వద్ద ఎరిక్షన్ బాబు గారు జెండా ఆవిష్కరణ చేశారు. పుల్లలచెరువు సెంటర్ నందు గల కృష్ణుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఎరిక్షన్ బాబు గారు ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ... 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ తెలుగువారి మదిలో శాశ్వత స్థానం పొందిందని, %చీ=% గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ కార్మికుడి కష్టం నుండి వచ్చిన పార్టీ అని గుర్తుచేశారు. చంద్రబాబు గారు తెలుగుదేశం పార్టీ ని అంతర్జాతీయంగా ఉన్న తెలుగువారి గుర్తింపు ని చాటి చెప్పిన మహా నేత అన్నారు

# కురుకుంద గ్రామానికి నీటి కష్టాలు తీర్చండి గ్రామ ప్రజలు విజ్ఞప్తి



ఆలూరు **మార్చి 29:** ఆలూరు మండలం కురుకుంద గ్రామంలో తాగునీటికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. తొమ్మిది నెలలు నుండి గ్రామానికి నీరు రావడం లేదని మహిళలు వాపోతున్నారు. ఇంట్లో సంసారం కంటే నీటి సమస్య తీవ్రంగా ఉందని వారంటున్నారు. ఎనిమిది కిలోమీటర్లు దూరం నుండి హెబ్బటం నీళ్లను ట్రాక్టర్ల ద్వారా, స్కూటర్ల , తోపుడబండ్ల ద్వారా నీరు తెచ్చు తెచ్చుకుంటున్నమన్నారు. ఒక డ్రమ్ము నీరును వంద రూపాయలు పెట్టి కొంటున్నాము.కాబట్టి అధికారులు, స్పందించి తాగునీటిని సక్రమంగా నీరు సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# ఘనంగా 43 వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం

## డేగుల హాల్ సర్పంచ్ నీలకంఠ



ఆలూరు **మార్చి 29:** ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాలతో చిప్పగిరి మండలం డేగుల హాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ ఆధ్వర్యంలో తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి టిడిపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచారు. మార్చి 29న పార్టీ స్థాపించి తొమ్మిది నెలలు కాలంలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఎన్టీ రామారావుది అన్నారు. ప్రజల కోసమే స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తోనే సాధ్యమని డేగుల హాల్ సర్పంచ్ నీలకంఠ అన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల చేసుకున్నారు. వృద్ధులకు పండ్లు పంపకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బేవినహల్ సుధాకర్, రామన్న గౌడ్, మల్లికార్జున గౌడ్, చింతకుంట కమలాకర్, మండల క్లస్టర్ ఇన్చార్జ్ ప్రహ్లాద రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి అమావాస్య పూజలు





**మార్చి 29:** మద్దికేర :- మండల కేంద్రమైన మద్దికేరలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు విజయ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఫాల్గుణ అమావాస్య సందర్బంగా శనివారం వేకువ ఝామునే

## అర్చకుల బృందం స్వామివారికి పంచామృత అభిషేకాలు

నిర్వహించారన్నారు. విభూదితొ ప్రత్యేకంగా అభిషేకం చేసి, ఆభరణాలతోను, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకులతొ ఆకుపూజ, ప్రత్యేక అర్చనలు చేశామన్నారు. గంధపుష్ప ధూపదీప నైవేధ్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు. వివిధ గ్రామాలనుండి ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారు. దాతల సహాయంతొ భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

# కర్నూలు లో తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**మార్చి 29:**కర్నూలు : తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమమునకు జిల్లా పార్టీ నాయకులు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి, కొడుమూరు నియోజకవర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, యం.యల్.సి బి.టి.నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజి మంత్రివర్యులు కె.ఇ.ప్రభాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర డైరెక్టర్లు షేక్ ముంతాజ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పోతురాజు రవికుమార్, కె.వి.సుబ్బా రెడ్డి, పద్మలత రెడ్డి, కె.ఇ.జగదీష్, దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, నరసిమ్హులు, నంధి మధు, బషీర్, చంద్రకాంత్, సత్రం రామక్రిష్ణుడు, మల్లెల పుల్లా రెడ్డి, పేరపోగు చిన్న మారెన్న, బాబు రావు, రామాంజనేయులు, పేరపొగు రాజు, పౌల్ రాజ్, కార్యకర్తలు మరియు అభిమానులతో అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని పూర్తి విజయవంతం చెయడమైనది. కార్యక్రమంలో భాగంగా యన్.టి.ఆర్ సర్కిల్ నందు పార్టీ వ్యవస్థాపకులు కీ,శే,, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు, అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణ యందు కీ,శే,, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో కీ,శే,, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశంపార్టీ 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా కేక్ కట్ చేయడమైనది. నియోజకవర్గముల వారీగా ఎంపిక చేయబడిన పార్టీ సీనియర్ నాయకులకు పి.హనుమంతరావు చౌదరి (కర్నూలు), కురువ పెద్ద అమీన్ (పాణ్యం), మర్రి శ్రీ రాములు (పత్తికొండ), జి.క్రిష్ణయ్య యాదవ్ (కోడుమూరు),యస్.ఖాసిం వలి (ఎమ్మిగనూరు), ముత్తు రెడ్డి (మంత్రాలయం), యస్.మారుతి రావు (ఆదోని), ,నగరడోన కిష్టప్ప (ఆలూరు) శాలువా వేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా 43 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పేరుభావదినంగా పార్టీ పుట్టినప్పటినుంచి 43 సంవత్సరాలు 13 సంవత్సరాల కార్యకర్తగా 12 సంవత్సరాలు సాంస్కృతి విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీగా 18 సంవత్సరాలు సాంస్కృతి విభాగం జిల్లా అధ్యక్షునిగా సేవలందించినందుకు తెలుగుదేశం పార్టీ గుర్తించి,నన్ను,సన్మానించి అభినందనలు, తెలియజేసినందుకు, నారా చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి , ఉమ్మడి ,కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఎంపీ ,నాయకులకు, నాతోటి నాయకులకు

# "వికసిత్ భారత్ సాధనలో యువత పాత్ర కీలకం"

## ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోటీలు




గుంటూరు : **మార్చి 29:** వికసిత్ భారత్ సాధనలో యువత పాత్ర కీలకం అని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే గంగాధరావు అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నందు భారత ప్రభుత్వము,కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ గుంటూరు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 భాగంగా జరిగిన రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం డా.వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్ ,ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోటాపోటీలుగా ముగిసింది. 75 సంవత్సరాల భారత్ రాజ్యాంగ ప్రయాణం, సంవిధాన్ దివస్ సంకల్పాలు అనే అంశంపై జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్రంలోని 9 నోడల్ సెంటర్స్ జరిగిన నోడల్ స్థాయి విజేతలు 90 మంది యువతి యువకులు హాజరైయ్యారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే గంగాధరావు మాట్లాడుతూ యువత విమర్శనాత్మకమైన ఆలోచనలుతో వివిధ రంగాలలో కొత్త ఆవిష్కరణలు చేయాలనీ కోరారు.ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశు మాన్ ప్రసాద్.దాస్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం వివిధ జిల్లాలను 9 నోడల్ సెంటర్స్ గా చేసి, నోడల్ స్థాయి పార్లమెంట్ నిర్వహించగా 90 విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించామని తెలిపారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహకరించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధికారులకు ఆయన ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం, ఓ ఎస్ డి ప్రొఫెసర్ వి ఎస్ ఎస్ ఎన్ రవి కుమార్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి, డీన్ ప్రొఫెసర్ త్రిమూర్తి రావు గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువఅధికారి కిరణ్మయి దేవిరెడ్డి,కడప నెహ్రు యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ తదితరులు పాల్గొన్నారు. నోడల్ స్థాయి విజేతలు పోటా పోటీగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 03 న ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి యువ పార్లమెంట్ పోటీలలో విజేతలుగా నిలిచిన వరుసగా ప్రధమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన ఏ జ్యోత్న (విజయనగరం), వి లాస్యప్రియ (అనకాపల్లి), ఎం శివాని (విశాఖపట్టణం) నుంచి పాల్గొంటారు. పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరికి పార్టిసిపంట్ సర్టిఫికెట్స్

# శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్

– పరిశ్రమలలో మెరుగైన విద్యుత్ సరఫరాకు స్థానిక సిబ్బందికి సూచనలు



శ్రీసిటీ **మార్చి 29:** ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి చీఫ్ ఇంజనీర్ జానకిరాం శనివారం శ్రీసిటీని సందర్శించారు. విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి, మెరుగైన సరఫరా అందించాలన్న శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమల అసోసియేషన్ ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ కు చేసిన అభ్యర్థన మేరకు సీఈ విచ్చేశారు. శ్రీసిటీలోని కొన్ని పరిశ్రమలలో విద్యుత్ సరఫరా, ఇతర సమస్యలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లను తనిఖీ చేశారు. అనంతరం ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇతర విద్యుత్ అధికారులతో సమావేశమై, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

# జామియా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ గా షబ్బీర్ నియామకం



కర్నూలు జిల్లా **మార్చి 29:** ఎమ్మిగనూరు ప్రకటన చేసిన ఎమ్మెల్యే బీవీ గారు ఎమ్మిగనూరు జామియా మసీదు కమిటీ నూతన ప్రెసిడెంట్ గా కొండమీద షబ్బీర్ ను నియమిస్తూ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి గారు ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్ గా తురేగల్ లియకత్ అలీ, గట్టు మహమ్మద్ రఫీక్, సెక్రటరీగా హుస్సేన్ సాహెబ్, కొండపురి కదీమ్, జాయింట్ సెక్రెటరీ గద్వాల మొహమ్మద్ సలీమ్, ట్రెజరర్ సయ్యద్ అల్లవుద్దీన్, సభ్యులుగా ముల్లా బందే నవాజ్, కటికే నాగూర్ బాషా, మోషిన్, ఫకీర్ సాహెబ్, ఖాతీఫ్ అబ్దుల్లా హఫీజ్ సాహెబ్, కేయండి చాంద్ బాషా, అబ్దుల్లా, రంజాన్, లాలు సాహెబ్, రామకొండ అలీ, ఇక్బాల్ లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు

## రాష్ట్ర బీసీ నాయకులు, బిఎస్ఎన్ఎల్ టిఏసి మెంబర్ చాగి మల్లికార్జున రెడ్డి



**మార్చి 29:** ఆదోని :-ఆదోని మండల పరిధిలోని చాగి గ్రామంలో శనివారం టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు గారి ఆదేశాలు మేరకు టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, బిఎస్ఎన్ఎల్ టిఏసి నెంబర్ చాగి మల్లికార్జున్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా టిడిపి పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు మరొకసారి టిడిపి పార్టీ ఎన్డీఏ కూటమితో కలిసి అత్యధిక మెజార్టీతో పరిపాలన సాగిస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ఆదోని పట్టణం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛాగి రామన్న గౌడ్, రాము, గుళేప్ప, చెన్న బసవ, మహాదేవప్ప, ఎల్లప్ప, బసవరాజు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు సబ్ జైలును తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**మార్చి 29:** గిద్దలలోని సల్ జైల్ ను ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ .భారతి తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉంచే రూములను, అందులోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆహార పదార్థములను మరియు సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విచారణలో ఉన్న ఖైదీలతో జైల్ లో అందుతున్న సదుపాయాల గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ మానవ విలువలను కాపాడుకోవాలన్నారు .కేసుల నుండి బయటకు వచ్చినవారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. స్వతహాగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించటాని ఉచితంగా లాయర్ ను న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా పొందవచ్చు అని అన్నారు. వారికి అరెస్టు, బెయిల్ మరియు ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి సెక్రటరీ యస్.హేమలత మరియు గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్, సబ్ జైల్ సూపరిండెంట్ యు .లింగారెడ్డి, న్యాయవాది ఎం. పిచ్చయ్య , ఎం

# యుగారంభే జాంబవ జయంతి



కర్నూలు : **మార్చి 29:** కర్నూలు నగరం వేల్పులగోపాల్ జాంబవ మాట్లాడుతూ కర్నూలు నగరంలో పలు విదులలో అది జాంబవంతుని ముఖ చిత్రంలు ఇవ్వడం యుగారంబే జాంబవ జయంతి ఈసంవత్సరం ఉగాదికి, ఒక ప్రత్యేకత ఉన్నది ఆదిగా సృష్టిలో ఓంకారం నుండి స్వయంభువుడుగా ఉద్భవించిన ఆదిపురుషుడు ఆదిజాంబవ పరబ్రహ్మ యుగమునకు ఆది యుగాది లేక ఉగాది సృష్టిలో మొదటి రోజు ఆదివారం ఆదివారం రోజు ఉగాది రావటం ప్రత్యేకతే మాదిగలు ఆది జాంబవ వంశీయులని మన పూర్వీకులు చెప్పుతూ వచ్చినారు శాస్త్రములు, పురాణములు కూడ చెపుతున్నాయి ఆ దేవ దేవుని జయంతిని యుగాది రోజున ప్రతి ఇంటిలో మనకు అనువుగా ఉన్న ప్రతి గుడిలో జరుపుకుందాము మన మూల పురుషుడు, దేవ దేవుడైన ఆదిజాంబవ పరబ్రహ్మ దీవెనలు పొందుదాము ఇది మన బాధ్యతగా భావించండి జరుపుకుకునే విధానము కుటుంభ సభ్యులు అందరు తలంటు స్నానం చేసి పరమాన్నము బెల్లం బియ్యం పాలు కలిపి వండుకొని కాస్త గిన్నెలో వేసుకొని దేవుని ఫోటో ముందు పెట్టండి కుటుంబ సభ్యులందరు దేవుని ఫోటో ముందు కూర్చొని అగర బత్తీలు వెలిగించండి ఆదిజాంబవ అష్టోత్త శతనామావళి చదవండి. తరువాత కొబ్బరికాయ కొట్టి ఆ నీటిని ఒక గ్లాసులో పట్టండి అందరు దేవునికి దండం పెట్టుకొని కొబ్బరి నీళ్ల తీర్థముగా పరమాన్నము ప్రసాదముగా స్వీకరించాలని మన పూర్వీకులు అభివర్ణించారు కనుక ప్రతి ఒక్కరు మన గ్రామ విదిలలో జరుపుకోవలసిందిగా ఆన్నారు కార్యక్రమంలో పెంచలయ్య నాగేశం సోమన్న మాధవస్వామి మద్దిలేటి సోమన్న రఘురాముడు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు సమస్యలపై పోరాడుతాం సిఐటియు



కే వి బి పురం మార్చి 29: కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం సాధిస్తామని సిఐటియు తెలిపింది. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కే వి బి పురంమండలంలో శనివారం సిఐటియుమండల కమిటీ సమావేశం జరిగింది కార్యక్రమంలో తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు నాగలాపురంనాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని అంగన్వాడీలకి వేతనాలు పెంచాలనిడిమాండ్ చేశారు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకుతో.8 ఎనిమిది గంటలు మాత్రమే పని చేయించుకోవాలని అన్నారు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికులకు దగ్గర త్రాగునీరు మెడికల్ కిట్టులెండల్లో షామినా ప్రభుత్వం కల్పించాలనికార్మికుల సమస్యల పరిష్కారం కోసము సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తున్నారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు సిఐటియు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రాజేశ్వరి ఆశా వర్కర్లు సిఐటి కమిటీ కార్యదర్శి మునెమ్మ మధ్యాహ్నం భోజనం కార్మికులు రాణమ్మ రజిని వెంకటమ్మ రవణమ్మ మునెమ్మ కవితతదిత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



క్రిష్ణగిరి మండలం **మార్చి 29:** తెలుగుదేశం పార్టీ టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రిష్ణగిరి మండలం సిహెచ్ ఎర్రగుడి పంచాయతీ రేగులపాడు గ్రామంలో టిడిపి జెండాను ఎగరవేసిన గ్రామ నాయకులు కత్తి శ్రీరాములు కత్తి కౌలుట్ల కత్తి రామకృష్ణ కత్తి రమణ కత్తి శ్రీనివాసులు కత్తి వెంకటేష్ జయన్న పాల్గొని వారు గ్రామంలో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కత్తి శ్రీరాములు మాట్లాడుతూ ఈ రేగులపాడు గ్రామంలో గత 43 సంవత్సరంలో ఏ జెండా గాని ఎగరవేయలేదని టిడిపి ప్రభుత్వంలో గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ఉపాధి హామీ పనులు కల్పించి గ్రామ ప్రజలను టిడిపి ప్రభుత్వంలో అన్ని విధాలుగా మేలు జరుగుతున్నాయి కాబట్టే ఈ రోజున టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోని జెండాను ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ప్రకటించారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైంది. తెలుగుదేశం ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషిచేస్తుందని పేర్కొన్నారు . తెలుగుదేశం మరోసారి మీ అందరికీ టీడీపీ అవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు అంటూ కత్తి శ్రీరాములు తెలిపారు.

# చాబాల గ్రామంలో"సివిల్ రైట్స్ డే"




అనంతపురం జిల్లా **మార్చి 29:** వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో"సివిల్ రైట్స్ డే" నీ గ్రామ సర్పంచ్ మల్లెల జగదీశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రతత్వం, మరియు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, సంక్రమించబడినవి. ప్రతి పౌరుడు చట్టబద్ధంగా జీవించి తమ హక్కులను వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా గౌరవ తహసిల్దార్ మాట్లాడుతూ సమాజంలో పౌరులందరూ సమానమే ఎలాంటి తారతమ్యం లేకుండా లింగ వివక్షత లేకుండా, కులవ్యక్షిత లేకుండా జీవించాలని రాజ్యాంగం కల్పించిన చట్టాల పట్ల విధేయత కలిగి ఉండాలని తెలియజేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీల పట్ల గౌరవభావంతోను, ఎలాంటి కుల మత , భేదాలు లేకుండా కలిగి ఉండాలని తెలియజేశాడు, ఎస్సీ ఎస్టీల పట్ల దురుసుగా ప్రవహించినట్లయితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా శిక్షకు గురి అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ అస్వార్థ నారాయణ, వీఆర్వో సురేంద్ర, మెడికల్ ఆఫీసర్ మారుతి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ధనుంజయ ,నాగరాజు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆరోగ్య కార్యకర్తలు ఇందిరమ్మ పావని అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు బండారు సురేష్ బాబు, స్టోర్ డీలర్ సాకే నరసింహులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇఫ్తియార్ విందు లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## ముస్లిం ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



వరదయ్య పాలెం **మార్చి 29:** శనివారం సాయంత్రం వరదయ్యపాలెం లో మసీదు యువత ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తియార్ విందు లో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. అంతకుముందు మత పెద్దలు, ముస్లిమ్ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా దయతో అందరు చల్లగా ఉండాలని, ఈ ఏడాది కూడా సంవృద్ధిగా వర్షాలు కురిసి రైతులు అందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లీంలు అందరు కలిసి సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.

### షాదీఖాన నిర్మించండి : ముస్లింలు ఎమ్మెల్యేకు వినతి

ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే ఆదిమూలం కు సత్యవేడు నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు నవాబ్ షాదీఖాన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, దీనితో పాటు పలు ముస్లిం సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ముస్లిం మైనార్టీల పై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక చొరవ ఉందని, కచ్చితంగా తమ ప్రభుత్వం షాదీఖాన నిర్మించడం తో పాటు మైనార్టీల సమస్యలను పరిష్కరించి వారికి మేలు చేకూరుస్తుందని, ముస్లిం సోదరులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# పెరిందేశం లో ఘనంగా
# టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కెవిబిపురం **మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాకెవిబిపురం మండలం, పెరిందేశం గ్రామంలో సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యులు గౌరవనీయులు కోనేటి అదిమూలం ఆదేశాల మేరకు కేవీబీపురం మండలం తెలుగుదేశం పార్టీ యువజన ప్రధాన కార్యదర్శితలారి అయ్యప్ప మరియు పెరిందేశం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోవిందయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిరామారావు చిత్రపటానికి పూలమాల వేసి, స్వీట్స్ పంచి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టి. మునేయ్య, టి. సురేష్, టి నాగరాజు, వి. వెంకటేశు, బక్తవాసులు,టి. రాజశేఖర్, టి. మునివేలు, వి. రాణెమ్మ, టి. ఆశ, తంగమ్మ, సంపత్, శశిరేఖ, . రెడ్డెప్ప ఇంకా ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే ఆదిమూలం పై ఉన్న పార్టీ సస్పెండ్ కేసు ఎత్తివేయాలని పార్టీ అధిష్టానాన్ని ఆయన వేడుకున్నారు సత్యవేడు నియోజకవర్గంలో దళితులకు న్యాయం జరగాలంటే పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే ఆదిమూలానికి పూర్తి అధికారాలు కట్టబెట్టడమే కాకుండా సస్పెండ్ ఎత్తివేసి పూర్తి అధికారాలు ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని వందల ప్రధానంగా దళితులు అభివృద్ధి చెందే విధంగా పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయం చేయాలని ఆయన వేడుకున్నారు.



# ప్రజల సమస్యలు పరిష్కారవేదికగా మండల సర్వసభ్య సమావేశం

**మద్యం మత్తులో ఉన్న గ్రామాలను కాపాడండి**

**గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించండి చిట్యాల సర్పంచ్ రాజు**



క్రిష్ణగిరి మండలం **మార్చి 29:** మండల సర్వసభ్య సమావేశం ప్రజల సమస్యలు పరిష్కార వేదికగా సర్వసభ్య సమావేశము వైస్ ఎంపీపీ సుశీలమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. శనివారం క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వస భ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులతో నిర్వహించడం జరిగింది. వివిధ శాఖల అధికారులతో చర్చించి సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీరు,ఐసిడిఎస్,రెవెన్యూ,ఉపాధి హామీ, విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో మోహన్ కుమార్ సూచించారు. ఎంపీడీవో మోహన్ కుమార్ ఐసిడిఎస్ అధికారి సుగుణమ్మతో మాట్లాడుతూ జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ కార్డులు అప్డేట్ చేయలేదని ఆమెతో చర్చించడం జరిగింది. అనంతరం చిట్యాల సర్పంచ రాజు ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతూ మండలంలో ఒక్కొక్క గ్రామంలో నాలుగు ఐదు బెల్ట్ షాపులు కలవు ఈ బెల్ట్ షాపులో గాను ఒక్కొక్క బెల్ట్ షాపుకు 50 వేల రూపాయలు చేసి బెల్టు షాపులను నిర్వహించడం జరిగింది. ఈ విధంగా నిర్వహించి అమాయక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు చాలించాలని అంతగా ఉన్న కుటుంబాలు రోడ్డు పాలవుతున్నారని చిట్యాల గ్రామ సర్పంచ్ ఎక్సైజ్ అధికారులకు తెలపడం జరిగింది. ఈ విధంగా నిర్వహిస్తే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి తినడానికి కూడా తిండిలేక పస్తులతో ఉండి రోడ్డుపై పడే అవకాశం ఉందని ఈ విధంగా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రతి షాప్ కి 50 వేలు రూపాయలను చేసిన వారిని కఠినంగా శిక్షించి ఈ బెల్టు షాపులను గ్రామంలో నుండి తొలగించినప్పుడే గ్రామ ప్రజలకు కుటుంబాలాకు మేలు జరుగుతుందని చిట్యాల సర్పంచు వాపోయారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు మేల్కొని గ్రామాల్లో నుండి బెల్ట్ షాపులను తొలగించి గ్రామ ప్రజలను కుటుంబాలను మహిళలను కాపాడాలని చిట్యాల సర్పంచ్ హెచ్చరించారు.లేనిపక్షంలో సంబంధించిన ఉన్నతా అధికారులను కలిసి ఈ విధంగా నిర్వహించిన వారిపై చట్టపరమై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కలిసి వివరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు ఇన్చార్జి ఈవో ఆర్డి లచ్చప్ప అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు ఏపీవో నాగ సులోచన ఏపీఎం మహేష్ వెటర్ని డాక్టర్ నవీన్ అంగన్వాడి సూపర్వైజర్ సుగుణమ్మ ఎంఈఓ 2 మద్దయ్య విద్యుత్ ఏఈ మద్దిలేటి అసిస్టెంట్ ఇంజనీర్ జాకీర్ హుస్సేన్ ఆర్డబ్ల్యూఎస్ హరి పంచాయతీ కార్యదర్శులు సీనియర్ అసిస్టెంట్ రామస్వామి మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ మొలగవల్లి మలబాది శివ స్వామి పంచాంగ శ్రవణం

**ఈ సంవత్సరం మిర్చి ఉల్లిగడ్డ పంటకు అధిక రేటు.**



ఆలూరు **మార్చి 29:** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన మలబాది శివ స్వామి 2025 శ్రీ విశ్వావసునామ సంవత్సర పంచాంగ పఠనం చేశారు. పంట ఫలాలు శాతము, వర్ష ప్రమాణము, కార్తుల బలబలాలు, రాశుల బలబలాలు, మకర సంక్రాంతి లక్షణాలు గ్రహముల గుర్చి, మూడమి ల గుర్చి స్థానిక మల్లప్ప తాత మటంలో పంచాంగ శ్రవణం చెప్పడం జరిగింది .ఈ సంవత్సరం ప్రజలకు కొంత భాగం కష్టాలు, సమస్య లు వస్తాయి. అలాగే వర్షాలు సమృద్ధిగా వచ్చి పాడి, పంటలు సమృద్ధిగా పండుతాయి. ముఖ్యంగా రాజు సూర్యుడవుతాడు. మంత్రి చంద్రుడు అవుతాడు. ఇలా ఉండటం వల్ల రైతుకు రెండో పంట అధికంగా దిగుబడి వచ్చును .మనకు రుతుపవనాలు ముందుగా వచ్చిన ఏప్రిల్ ,మే జూన్ ఈ నెలలో మనకు అంతంత మాత్రమే వర్షాలు పడతాయని జూలై నెల నుంచి ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబర్ వరకు భారీ వర్షాలు కురుస్తాయి అన్నారు. తుఫాన్లతో కూడుకున్న వర్షాలు భారీగా పడతాయని తెలిపారు .ఈ సంవత్సరం 16 భీష్ముల పంటకు గాను ఎనిమిది భీష్మ పంట మాత్రమే పండుతాయిఅన్నారు. గత సంవత్సరం 16 భీష్మ పంటకుగాను 4 భీష్ముల పంట మాత్రమే పండిందన్నారు. కావున ఈ సంవత్సరం పాడి, పంటలు సమృద్ధిగా ఉంటాయని, 8 భీష్ముల పంట కచ్చితంగా పండుతుందన్నారు. ఈ సంవత్సరం పంటలు కంది, వేరుసెనగ, మిర్చి, ఉల్లిగడ్డ ఈ పంటలకు అధికమైన ధరలు ఉంటాయని తెలిపారు. భరణి, కృత్తిక, రోహిణి ఈ కార్తులలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు, కొన్నిచోట్ల పిడుగుపాటు వర్షాలు కూడా ఉంటాయన్నరు. మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి ఈ కార్తులలో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరం గురు మూ, శుక్రమూడిమి రెండు ఉన్నాయి. గ్రహణాలు చంద్రగ్రహణం రెండు ఉన్నాయి. కాలసర్ప యోగం ఉంది .మే నుంచి జూన్ నెల వరకు ఉంటుందన్నారు. దీని వల్ల కూడా రాష్ట్రంలో రాజకీయ నాయకుల పరిస్థితులు అతలాకుతలము, అస్తవ్యస్తంగా పదవి గండం కూడా ఉంటుందన్నారు. బలాలలో మేషరాశి, వృషభ రాశి, మిధున రాశి, కన్యా రాశి, తులా రాశి, ధనస్సు రాశి, ఈ రాశుల వారికి బలబలాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మిగతా రాసుల వారికి అంతంత మాత్రమే ఉంటాయని, అలాగే మొత్తానికి ఈ సంవత్సరం మిర్చి, ఉల్లిగడ్డ పంటకు అధిక ధర ఉంటుందన్నారు. రైతులకు అన్ని రకాలుగా ఈ సంవత్సరం సత్ఫలితాలు బాగున్నాయని, ఉత్తరాది రాష్ట్రాలలో భారీ వర్షాలు, ఉప్పెనలు వస్తాయని అలాగే దక్షిణాది రాష్ట్రాలలో అనుకూల వర్షాలు కురుస్తాయని అన్నారు. ఈ సంవత్సరం మకర సంక్రాంతి పురుషుడు పంది వాహనంపై కూర్చున్నాడు. కావున అలా మనకు రైతులకు లాభాలు చేకూర్చే పంటలు వస్తాయని తెలిపారు. రైతులకు రెండో పంటలు కూడా బాగుంటా దాని పంచాంగ పఠనం చదివి రాష్ట్ర ప్రజలకు, రైతులకు తెలపడం జరిగింది.

# నేడు ఉగాది పంచాంగ శ్రవణం :- ఈఓ రెబ్బా వీరయ్య



ఎమార్చి 29: మద్దికెర :- మద్దికెర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుడు కోమందూరి రంగనాథాచార్యులు బృందం విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం వేకువ ఝాముననే శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి మూలమూర్తులకు, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, దివ్యాభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరించి, తమలపాకులతో ఆకుపూజ చేసి, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి, గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి, మహా మంగళహారతి ఇచ్చి, భక్తులకు దర్శనం కల్పిస్తారని తెలిపారు. సాయంత్రం శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో వెంజెపజేసి మేళతాళాలతో భక్తుల గోవింద నామస్మరణలతో ప్రధాన వీధిలో గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రామోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామప్రజల సమక్షంలో విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సోమవారం వేకువ ఝామున శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి మూలమూర్తులకు, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, దివ్యాభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరించి, తమలపాకులతో ఆకుపూజ చేసి, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి, గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి, మహా మంగళహారతి ఇచ్చి, భక్తులకు దర్శనం కల్పిస్తారని తెలిపారు. సాయంత్రం శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో వెంజెపజేసి మేళతాళాలతో భక్తుల గోవింద నామస్మరణలతో పారువేట ఉత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. కనుక భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.




# ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం



విడపనకల్లు మండలం **మార్చి 29:** పి మల్లాపురంలో గ్రామంలో 43వ వసంతాల తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జెండా పండుగను పయ్యావుల యూత్ ఆధ్వర్యంలో సీతారాముడు మోహన్ శ్రీనివాసులు ప్రసాద్ వెంకటేశులు తదితరులు జరుపుకోవడం జరిగింది అని తెలిపారు.

# విద్యుత్ దీపాలు ఏర్పాటు



ఉరవకొండ మండలం , **మార్చి 29:** పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం రాత్రిపూట లైట్ల వెలుతురులో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, కెనరా బ్యాంకు ఉరవకొండ వారి సౌజన్యంతో లైట్ల వితరణ చేసి ఉన్నారు. వాటిని శనివారం ఆలయ ఈవో రమేష్ బాబు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించారు.

# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**మార్చి 29:** అనంతపురం జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గం ప్రజలందరికీ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి గారు విశ్వావసు తెలుగు సంవత్సరాది (ఉగాది) పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు మాత్రమే జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ ఉగాది అని రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు వాకిలన్నీ పండగ శోభాయమానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని పండగ సందర్భంగా బంధువులు, మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి, మంచి దిగుబడితో పాటు రాబడి వచ్చి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు హృదయపూర్వకంగా తెలియజేశారు.

# స్వదేశంలో నిరసనల మధ్య బంగ్లాదేశ్ ప్రధాని
# చైనాకు చెందిన జి జిన్‌పింగ్‌ను కలిశారు

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ శుక్రవారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. భేటీ దిగ్విజయంగా జరిగిందని, స్నేహం, సహకారం, ఇచ్చిపుచ్చుకోవడాల గురించి దేశాధినేతలు ఇద్దరూ మాట్లాడుకున్నారని, రెండుదేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందాలు, పలురంగాల్లో అరడజనుకు పైగా అవగాహనలు కుదిరాయని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బంగ్లాదేశ్ పేర్కొంది. పెట్టుబడులు, చైనా ఇండస్ట్రియల్ ఎకనామిక్ జోన్, మోంగ్లాపోర్టు అభివృద్ధి, తీస్తా నదీజలాల ప్రాజెక్టు నిర్వహణ తదితర అంశాలమీద నిర్ణయాలు జరిగాయని, ఏకచైనా సూత్రాన్ని, దాని సార్వభౌమత్వ, ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ హక్కులను బంగ్లాదేశ్ సమర్థించిందని ఆ ప్రకటన పేర్కొంది. మీ దేశంలో మా వాళ్ళతో పెట్టుబడులు పెట్టించే బాధ్యతనాది అని చైనా అధ్యక్షుడు హామీ ఇచ్చారని, యూనస్ ప్రభుత్వానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారని బంగ్లాదేశ్ ఆ ప్రకటనలో చెప్పుకుంది. నాలుగురోజుల చైనా పర్యటనకు యూనస్ మార్చి 26న బయలుదేరిననాడే బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవం. భారత్ నైతిక, సైనిక సహకారంతో బంగ్లాదేశ్ విముక్తి జరిగిన రోజునే యూనస్ తన చైనా పర్యటనకు ఎంచుకోవడం, చైనా పంపిన ప్రత్యేక విమానంలో అన్ని రంగాలకు చెందిన సలహాదారులను, అధికారులను వెంటబెట్టుకొనిపోవడం వెనుక భారతదేశానికి స్పష్టమైన సందేశం ఉన్నదని విశ్లేషకుల అనుమానం. తొలిగా భారతదేశంలోనే పర్యటిద్దామని యూనస్ అనుకున్నారని, కానీ, సానుకూలమైన ఆహ్వానం లభించలేదని ఆయన ప్రెస్ సెక్రటరీ ఈ మధ్య ఓ వ్యాఖ్య చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఆగస్టులో జరిగిన తిరుగుబాటులో షేక్ హసీనా తన ప్రధాని పదవికోల్పోయి, భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నప్పటినుంచీ భారత్%-%బంగ్లా సంబంధాలు అగాధాన్ని అంటాయి. హిందూ మైనారిటీలమీద దాడులు, ఊచకోతలు యధేచ్ఛగా సాగిపోతున్నాయంటూ మన ప్రభుత్వం విమర్శలు చేయడం, మరోపక్క యూనస్ ప్రభుత్వాన్ని హసీనా ఇక్కడనుంచి తీవ్రంగా విమర్శిస్తూండటం అగాధాన్ని మరింత పెంచింది. మతఛాందసులను నియంత్రించలేకపోగా, ఆ దాడులు మతపరమైనవి కావనీ, అంతాసవ్యంగా ఉన్నదనీ యూనస్ చేసిన సమర్థింపులు డొల్లవని అనతికాలంలోనే తేలిపోయింది. మొన్న డిసెంబరులో మన విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ ఆ దేశాన్ని సందర్శించినప్పుడు కూడా ఈ నేరాల విషయంలో మన ఆందోళనను కుండబద్దలుకొట్టి వచ్చారు. ఈ నేపథ్యంలో, మార్చి 26 విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్రపతి, ప్రధాని బంగ్లాదేశ్ నేతకు ప్రత్యేక సందేశాలు పంపడం, బంగ్లాదేశ్ ఆవిర్భావంలో భారత్ పాత్రను గుర్తుచేస్తూ యూనస్‌కు మోదీ లేఖ రాయడం బాగుంది. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబూర్ రహ్మాన్ జ్ఞాపకాలను, వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు, ఆ విముక్తిపోరాటాన్ని సైతం ప్రజల మస్తిష్కాలనుంచి తుడిచివేసేందుకు విశేష ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో వాటి ప్రస్తావనలు అక్కడి వారికి నచ్చకపోవచ్చునేమో. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది 1971లోనా, 2024 ప్రజాపోరాటంతోనా అంటూ బిఎన్‌పి, జమాత్ వంటివి నిర్దిష్టమైన ఎజెండాతో, చరిత్రను చెరిపివేసే లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయి. విముక్తి పోరాటం గురించి మాట్లాడుతున్న వారిని దేశద్రోహులుగా అభివర్ణిస్తున్నాయి. మరోపక్క, తమది లౌకికవాద, తటస్థదేశంగా ఉండాలన్న సదాశయంతో విద్యార్థి నేతలు గత నెలలో ఆరంభించిన పార్టీ మతఛాందసులను తట్టుకొని నిలిచి, ప్రజలను ఏ మేరకు ప్రభావితం చేయగలదో చూడాలి. శాంతి, స్థిరత్వం, ప్రజాశ్రేయస్సు, ఉమ్మడి ప్రయోజనాలకోసం కలసి నడుద్దామని యూనస్‌కు రాసిన లేఖలో మోదీ ప్రతిపాదించడం ప్రశంసనీయమైనది. సంక్షోభంలో ఉన్న బంగ్లాదేశ్‌ను ఆదుకొనే పేరిట చైనా మరింత ఉధృతంగా, మరిన్ని రంగాల్లోకి ప్రవేశించే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. రుణాలకు వడ్డీలు తగ్గించడం, కొత్త ప్రాజెక్టులకు మద్దతు, మరిన్ని అప్పులు సహా పలు ప్రతిపాదనలను చైనా పర్యటనలో యూనస్ చేశారట.

# ప్రతి పేదోడికి కూడు... గుడ్డ.. నిదానంతో పార్టీని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్..దే...!!

-టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కారణజన్ముడు.

-ధర్మవరంలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పరిటాలశ్రీరామ్.

-కేక్కట్ చేస్తున్న పరిటాల శ్రీరామ్.

-ధర్మవరంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.






ధర్మవరం, : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. శనివారం ముందుగా ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీనగర్ పార్టీకార్యాలయం ఎదుట టీడీపీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నినాదాలు మధ్య ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ....పార్టీ ఆవిర్భావానికి ముందు తరువాత పరిస్థితులను పూర్తిగా విశ్లేషిస్తూ ప్రతిపేదోడికి కూడు, గుడ్డనిదానంతో పార్టీని ఏర్పడిన తరువాత అతి సామాన్యులకు సైతం రాజకీయ అవకాశం కల్పించి ప్రజా చైతన్యానికి పెద్దపీట వేసినది ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, నాయకులు మద్దిలేటి, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, చింతపులుసు పెద్దన్న, అంబటి సనత్, రాంపురం శీన, వల్లపు రవీంద్ర, బొట్టు శీనా, గవ్వల నారాయణస్వామి, విజయ సారథి, అద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఛాలెంజ్ చేస్తున్నాను


మేం తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్

రాప్తాడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కార్యకర్తల కష్టంతోనే పార్టీ విజయం.. మాకు ఈ స్థానం దక్కిందన్న సునీత

పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో పాట్లన్నీ.. ఎమ్మెల్యే సునీత



రాప్తాడు : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ఛాలెంజ్ చేస్తున్నాను... అనంతపురం రూరల్ సమీపంలోని పాపంపేట స్థలం విషయంలో మా తప్పు ఉన్నట్టు నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో కీ శే నందమూరి తారక రామారావు, కీ శే పరిటాల రవీంద్ర గార్ల చిత్ర పటాలకు నివాళి అర్పించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత కూడా మా కుటుంబానికి అన్నివేళలా అండగా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్, నారా కుటుంబాలను మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. పార్టీ ఏదైతే ఆశయం కోసం ప్రారంభించారో.. ఎన్టీఆర్ మరణం తర్వాత కూడా ఆ ఆశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ పని అయిపోయిందని చాలామంది.. చాలా మాటలు మాట్లాడినా.. మళ్లీ ఉవ్వెత్తున ఎగసి పార్టీ గెలిచి చూపించిందని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో 10 నెలలలోనే 50 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు..




### ప్రకాష్ రెడ్డి ఇదే నా ఛాలెంజ్.. ఎమ్మెల్యే సునీత

రామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరుతో పాటు భూముల విషయంలో ఆయన చేసిన ఆరోపణల మీద పరిటాల సునీత మరోసారి నిప్పులు చెరిగారు. ప్రకాష్ రెడ్డికి ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. 8మంది ఎంపీటీసీలు తన పార్టీ వారు ఉన్నప్పటికీ.. వారిని ఇతర రాష్ట్రాలకు తరలించి ఎన్నో పాట్లు పడ్డారన్నారు. పైగా పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ తానేదో దైర్యంగా నిలబడినట్టు నటిస్తున్నారన్నారు. ఇదంతా పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో చేస్తున్న ప్రయత్నాలని ఆమె అన్నారు. మాజీ ఎంపీ ఎక్కడ రాప్తాడు వచ్చి కూర్చుంటారోనన్న భయంతో ఇలాంటి డ్రామాలు వేస్తున్నారని సునీత అన్నారు. ఎక్కడైనా గొడవలు జరిగే అవకాశం ఉంటే బీసీ నాయకులను ముందుకు పంపుతుంరని..అధికారంలో ఉన్నప్పుడు ఆయన అన్నలు ఇద్దరు దోచుకునేందుకు ముందుంటారన్నారు. బీసీలను, ఎస్సీలను వాడుకుంటూ మొదటి నుంచి రాజకీయాలు చేస్తున్న నాయకుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ తో పాటు మరికొందరు పోలీసులపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని.. దీనిపై పోలీసు శాఖ కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు పాపంపేట సమీపంలో సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలతో ఇళ్లు కూల్చివేస్తే.. దాని వెనుక తామున్నట్టు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకన్నా దుర్మార్గమైన మాటలు మరొకటి ఉండవన్నారు. ప్రకాష్ రెడ్డి మాట్లాడితే అన్నీ పచ్చి అబద్ధాలే ఉంటాయని అన్నారు. ఒక రిటైర్డ్ జడ్జిగా వ్యవహరించిన వ్యక్తి కూడా ఇలా మాట్లాడటం సరైనది కాదన్నారు. ఈ విషయంలో తాము తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ప్రకాష్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇకనైనా ప్రకాష్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని.. లేదంటే తన స్వగ్రామం సహా నియోజకవర్గంలో ఎక్కడా అడుగుపెట్టకుండా చేస్తామని హెచ్చరించారు.

# నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో చేపడుతున్న నీటి నాణ్యత పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో నీటి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో అధికారులు ప్రతినిత్యం నీటి పరీక్షలను పర్యవేక్షించాలని ఆదేశించారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 14 రకాల టెస్టులను చేపట్టడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ తెలపగా, ఈ విషయమై రోజు మానిటర్ చేయాలని, ఇందుకు సంబంధించిన రిపోర్టులను సిద్ధం చేసి తమకు అందజేయాలన్నారు. అన్ని రకాల టెస్టులను చేపట్టాలని సూచించారు. ఈ పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా బయోలాజికల్ కంటెంనెంట్స్, క్లోరిన్ లెవెల్ టెస్ట్ లను ఎలా చేపడుతున్నారు, నీటి నాణ్యత పరీక్షలలో ఇప్పటిదాకా ఏవైనా పాజిటివ్ అని వచ్చిందా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోతే ఏం చేయాలి అనే దానిపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, వైద్య ఆరోగ్యశాఖ డిపిఎం రవిశంకర్, ఆర్బిఎస్కె అధికారి నారాయణస్వామి, తహసిల్దార్ మోహన్ రావు, ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# కుళాయి పన్ను చెల్లించని వారిపై సచివాలయ సిబ్బంది పేద ప్రజలపై కొరడా.

-ముక్కు పిండి పన్ను వసూళ్లు.

-సచివాలయ సిబ్బందితోవాగ్వావాదం చేస్తున్న ప్రజలు

-పన్ను చెల్లించలేదని కొళాయికనెక్షన్ కట్ చేస్తున్న దృశ్యం

-చెల్లించని వారి ఇళ్ల కొళాయికనెక్షన్ కట్

-ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బంది.

ధర్మవరం, : ధర్మవరం పట్టణంలోని 25వ వార్డులో సచివాలయ సిబ్బంది ముక్కుపిండి పన్నులను





వసూళ్లు చేస్తోంది. ప్రియాం కనగర్లో పన్ను కట్టని వారి ఇళ్లకు కొళాయికనెక్షన్లు కట్ చేస్తున్నారు. దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో అధికారులు కూలిపనులకు వెళ్లి కుటుంబాలను నెట్టుకొచ్చే వారిపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇది ఇలా ఉండగా 25వ వార్డు సచివాలయం లో సిబ్బంది ఒకరు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్టు స్థానికులు రవి, అంకన్న, చీమల రామాంజి, గడ్డం సూరి పేర్కొంటున్నారు. లక్షల్లో పన్నులు బకాయిలు ఉన్న వారిని వదిలేసి చిన్న చిన్న మొత్తాలు ఉన్న పేదవారిపై ఒత్తిడి తెస్తూ పన్ను చెల్లించాలని లేకపోతే కుళాయి కనెక్షన్ కట్ చేస్తామని గురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చైనా బంగ్లా చెలిమి

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ శుక్రవారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. భేటీ దిగ్విజయంగా జరిగిందని, స్నేహం, సహకారం, ఇచ్చిపుచ్చుకోవడాల గురించి దేశాధినేతలు ఇద్దరూ మాట్లాడుకున్నారని, రెండుదేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందాలు, పలురంగాల్లో అరడజనుకు పైగా అవగాహనలు కుదిరాయని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బంగ్లాదేశ్ పేర్కొంది. పెట్టుబడులు, చైనా ఇండస్ట్రియల్ ఎకనామిక్ జోన్, మోంగ్లాపోర్టు అభివృద్ధి, తీస్తా నదీజలాల ప్రాజెక్టు నిర్వహణ తదితర అంశాలమీద నిర్ణయాలు జరిగాయని, ఏకచైనా సూత్రాన్ని, దాని సార్వభౌమత్వ, ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ హక్కులను బంగ్లాదేశ్ సమర్థించిందని ఆ ప్రకటన పేర్కొంది. మీ దేశంలో మా వాళ్ళతో పెట్టుబడులు పెట్టించే బాధ్యతనాది అని చైనా అధ్యక్షుడు హామీ ఇచ్చారని, యూనస్ ప్రభుత్వానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారని బంగ్లాదేశ్ ఆ ప్రకటనలో చెప్పుకుంది. నాలుగురోజుల చైనా పర్యటనకు యూనస్ మార్చి 26న బయలుదేరిననాడే బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవం. భారత్ నైతిక, సైనిక సహకారంతో బంగ్లాదేశ్ విముక్తి జరిగిన రోజునే యూనస్ తన చైనా పర్యటనకు ఎంచుకోవడం, చైనా పంపిన ప్రత్యేక విమానంలో అన్ని రంగాలకు చెందిన సలహాదారులను, అధికారులను వెంటబెట్టుకొనిపోవడం వెనుక భారతదేశానికి స్పష్టమైన సందేశం ఉన్నదని విశ్లేషకుల అనుమానం. తొలిగా భారతదేశంలోనే పర్యటిద్దామని యూనస్ అనుకున్నారని, కానీ, సానుకూలమైన ఆహ్వానం లభించలేదని ఆయన ప్రెస్ సెక్రటరీ ఈ మధ్య ఓ వ్యాఖ్య చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఆగస్టులో జరిగిన తిరుగుబాటులో షేక్ హసీనా తన ప్రధాని పదవికోల్పోయి, భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నప్పటినుంచీ భారత్%-%బంగ్లా సంబంధాలు అగాధాన్ని అంటాయి. హిందూ మైనారిటీలమీద దాడులు, ఊచకోతలు యధేచ్ఛగా సాగిపోతున్నాయంటూ మన ప్రభుత్వం విమర్శలు చేయడం, మరోపక్క యూనస్ ప్రభుత్వాన్ని హసీనా ఇక్కడనుంచి తీవ్రంగా విమర్శిస్తూండటం అగాధాన్ని మరింత పెంచింది. మతఛాందసులను నియంత్రించలేకపోగా, ఆ దాడులు మతపరమైనవి కావనీ, అంతాసవ్యంగా ఉన్నదనీ యూనస్ చేసిన సమర్థింపులు డొల్లవని అనతికాలంలోనే తేలిపోయింది. మొన్న డిసెంబరులో మన విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ ఆ దేశాన్ని సందర్శించినప్పుడు కూడా ఈ నేరాల విషయంలో మన ఆందోళనను కుండబద్దలుకొట్టి వచ్చారు. ఈ నేపథ్యంలో, మార్చి 26 విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్రపతి, ప్రధాని బంగ్లాదేశ్ నేతకు ప్రత్యేక సందేశాలు పంపడం, బంగ్లాదేశ్ ఆవిర్భావంలో భారత్ పాత్రను గుర్తుచేస్తూ యూనస్‌కు మోదీ లేఖ రాయడం బాగుంది. బంగ్లాదేశ్‌లో షేక్ ముజబూర్ రహ్మాన్ జ్ఞాపకాలను, వారసత్వాన్ని



తుడిచిపెట్టేందుకు, ఆ విముక్తిపోరాటాన్ని సైతం ప్రజల మస్తిష్కాలనుంచి తుడిచివేసేందుకు విశేష ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో వాటి ప్రస్తావనలు అక్కడి వారికి నచ్చకపోవచ్చునేమో. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది 1971లోనా, 2024 ప్రజాపోరాటంతోనా అంటూ బిఎన్‌పి, జమాత్ వంటివి నిర్దిష్టమైన ఎజెండాతో, చరిత్రను చెరిపివేసే లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయి. విముక్తి పోరాటం గురించి మాట్లాడుతున్న వారిని దేశద్రోహులుగా అభివర్ణిస్తున్నాయి. మరోపక్క, తమది లౌకికవాద, తటస్థదేశంగా ఉండాలన్న సదాశయంతో విద్యార్థి నేతలు గత నెలలో ఆరంభించిన పార్టీ మతఛాందసులను తట్టుకొని నిలిచి, ప్రజలను ఏ మేరకు ప్రభావితం చేయగలదో చూడాలి. శాంతి, స్థిరత్వం, ప్రజాశ్రేయస్సు, ఉమ్మడి ప్రయోజనాలకోసం కలసి నడుద్దామని యూనస్‌కు రాసిన లేఖలో మోదీ ప్రతిపాదించడం ప్రశంసనీయమైనది. సంక్షోభంలో ఉన్న బంగ్లాదేశ్‌ను ఆదుకొనే పేరిట చైనా మరింత ఉధృతంగా, మరిన్ని రంగాల్లోకి ప్రవేశించే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. రుణాలకు వడ్డీలు తగ్గించడం, కొత్త ప్రాజెక్టులకు మద్దతు, మరిన్ని అప్పులు సహా పలు ప్రతిపాదనలను చైనా పర్యటనలో యూనస్ చేశారట. స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం, బిఆర్ఐ దిశగా రెండుదేశాలూ అడుగులు వేస్తూ, బంగ్లాదేశ్‌పాకిస్థాన్ చైనా వేగంగా ఒక్కటవుతున్న వాతావరణం మనకు ఇబ్బంది కలిగించేదే.


# రిటైర్డ్ అయ్యాక... యూనియన్ల జోక్యం నీకు తగదు.

-అధికారులకు కొమ్ముకాస్తూ ఉద్యోగులకు ఇబ్బంది పెట్టలేదా.

-యూనియన్ విషయల్లో జోక్యం చేసుకుని చిచ్చు పెట్టడం సరికాదు.

-ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్.





ధర్మవరం,:ఎంప్లాయిస్ యూనియన్ విషయంలో జోక్యం చేసుకుని చిచ్చు పెట్టడం సరికాదని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్,సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శిజేవైపీరావులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎంయూ నాయకుడని చెప్పుకొని కార్మికులకు సేవ చేస్తున్నా అంటూ చెప్పుకుంటున్న మోక హరిమోహన్ ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగి అన్నారు. ఇతను కదిరి బస్టేషన్లో ఇంటర్నెట్సర్వీస్ కోసం అద్దె రూం తీసుకుని జీవనం సాగిస్తున్నాడని, ఇతను పిఎఫ్, హైయ్యర్ పెన్సన్, డిమాం డౌనోటీసులకు చిన్నచిన్న పనులకు ఒక్కోపనికి ఒక్కో రేటుతో పనులు చేస్తూ ఉంటాడనని, రైటర్డ్ అయిన తరువాత కూడా యూనియన్ల విషయాల్లో తల దూర్చిఉద్యోగుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈయన 25ఏళ్లగా సీసీఎస్ ప్రతినిధిగా పనిచేసినా ఏనాడు కార్మికులకు సేవలు అందించలేదన్నారు. ఆయన డిపోలలో కూడా అధికారులకు కొమ్ముకాస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టేవాడని కనీసం రిటైర్డ్ అయ్యాకైనా బుద్ధిగా ఉండాలని వారు హితువు పలికారు.

# నియోజకవర్గ ప్రజలకు ఉగాది... ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.

-తెలుగు కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు.

-ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.





ధర్మవరం రూరల్ : ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరూ కొత్త సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా అలాగే ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని జరుపుకునే సందర్భంగా విద్యా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మరియు ఇన్చార్జి మాట్లాడుతూ... తెలుగు ప్రజలు శ్రీ విశ్వవస్తు నామ సంవత్సరం లోకి అడిగిడుతున్న సందర్భంగా ప్రజలందరూ ఉత్సవం, గౌరవం, ఆనందం, ధనం, ఐశ్వర్యం తెచ్చి షడ్రుచులతో మీ కుటుంబంలో సంతోషం నింపాలని ఆ భగవంతున్ని కోరుతున్నానని, అలాగే సోమవారం పవిత్ర రంజాన్ శుభ సందర్భంగా ముస్లిం సోదరులందరూ కూడా కుటుంబ సభ్యులతో రంజాన్ పండుగను జరుపుకొని మీ కుటుంబం సంతోషంగా ఉండాలని మంత్రి సత్య కుమార్ యాదవ్, హరీష్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవిలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకూడదు









నల్లమాడ,**మార్చి 29 :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు ,ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. స్థానిక ఎంపిపి సునితాబాయి అధ్యక్షతన నిర్వహించిన నల్లమాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం వేసవికాలంలో త్రాగునీటి సమస్య గ్రామాల్లో ఎక్కువగా ఉందని అలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులపై ఎంతైనా ఉందన్నారు. వేసవిలో త్రాగినీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. తాగునీటి సమస్య ఉన్నట్టు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలకు త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందుల తలెత్తకుండా విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆశాక అధికారులకు సూచించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని దినాలతో పాటు కూలి ధరలు కూడా ప్రభుత్వం పెంచిందని క్షేత్రస్థాయిలో తగిన పనులు కల్పించుకొని కూలీలు ఉపాధి పొందాలని సూచించారు. ముఖ్యంగా వర్షపు నీరు ఎక్కువగా నిల్వ ఉండే విధంగా నీటి కుంటలు భూగర్భ జలాల పెంపుకు అవసరమయ్యే కుంటలు త్రవ్వకానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడ బాల్యవివాహాలు జరగకుండా తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నల్లమాడ ,ఓడి చెరువు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలు జరగడం వల్ల భవిష్యత్తులో జరిగే నష్టాలు వాటి విషయాలపై ఆయా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఐసిడిఎస్ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ రెవిన్యూ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయం ఉద్యానవనం పంచాయతీరాజ్ ఇరిగేషన్ అటవీ ,పట్టు పరిశ్రమ , గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమావేశంలో వెల్లడించారు. అయా శాఖలు వెల్లడించిన గణాంకాలు పక్కన పెట్టి ప్రజలకు కావలసిన ప్రగతిని సాధించేలా ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో మండల తహసీల్దార్ రంగనాయకులు ఎంపీడీవో ఆజాద్ మండల సూపరిండెంట్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి , ఈఓఆర్డి అమర్నాథ్ రెడ్డి, మండల మెడికల్ ఆఫీసర్ బాబ్ జాన్ ,ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు రఘు , డి ఆర్ డి ఏ వెలుగు ఏపీవో గోపాల్, హార్టికల్చర్ చంద్రశేఖర్ వ్యవసాధికారి నాయక్ , మండల టిడిపి నాయకులు మైలే శివశంకర్ దొన్నికోట కేశవరెడ్డి , బుట్టి నాగభూషణం ,నారాయణస్వామి ,అరవింద్ , మణెమ్మ, సర్పంచ్ రమావత్ భారతీ చామల నాయక్, టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆవిర్భావం రాజకీయ ప్రభంజనం ....

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





శింగనమల నియోజకవర్గము, : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం,నీలారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ గారి విగ్రహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గజమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు.టీడీపీ





జెండా ను ఎగురావేశారు.టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత కార్యకర్తలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.నియోజకవర్గ పరిధిలోని సీనియర్ టీడీపీ నాయకులు కు శాలువ కప్పి,సత్కరించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మహా నాయకుడు ఎన్టీఆర్ గొప్ప సంకల్పంతో ఊపిరి పోసుకొని,తెలుగు ప్రజల నాడీ గా మారిన తెలుగుదేశం పార్టీలో కోటి మంది పైగా టీడీపీ కుటుంబ సభ్యులు గా చంద్రబాబు,లోకేష్ సారధ్యంలో దేశంలో ఏ పార్టీ కి లేనంత సభ్యత్వాలు ఉండటం సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో టీడీపీ పార్టీ దేశంలోనే పెద్ద పార్టీ గా ఉంటుందని అన్నారు. 43 ఏళు ్లగా 4 దశాబ్దాలు పైగా భారత రాజకీయ చరిత్రలో ప్రభావితం చేస్తూ .... ఎన్టీఆర్, చంద్రబాబు,లోకేష్ నాయకత్వం లో మార్గనిర్దేశం లో ప్రజాదరణ తో సాగుతోందని తెలిపారు.

## నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, **మార్చి 29 :** నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో చేపడుతున్న నీటి నాణ్యత పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో నీటి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో అధికారులు ప్రతినిత్యం నీటి పరీక్షలను పర్యవేక్షించాలని ఆదేశించారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 14 రకాల టెస్టులను చేపట్టడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ తెలపగా, ఈ విషయమై రోజు మానిటర్ చేయాలని, ఇందుకు సంబంధించిన రిపోర్టులను సిద్ధం చేసి



తమకు అందజేయాలన్నారు. అన్ని రకాల టెస్టులను చేపట్టాలని సూచించారు. ఈ పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా బయోలాజికల్ కంటెంట్స్, క్లోరిన్ లెవెల్ టెస్ట్ లను ఎలా చేపడుతున్నారు, నీటి నాణ్యత పరీక్షలలో ఇప్పటిదాకా ఏవైనా పాజిటివ్ అని వచ్చిందా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోతే ఏం చేయాలి అనే దానిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, వైద్య ఆరోగ్యశాఖ డిపిఎం రవిశంకర్, ఆర్బిఎస్కే అధికారి నారాయణస్వామి, తహసిల్దార్ మోహన్ రావు, ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ పూర్తిపై ప్రత్యేక దృష్టి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, **మార్చి 29 :** జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ ను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జి.ఎస్.డబ్ల్యు.ఎస్, హెల్త్, తదితర అంశాలపై డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పరిధిలో సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదు కావడానికి వీలు లేదన్నారు. గుంతకల్లు మండలంలో బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదు కావడంతో ఈ విషయమై రోజు మానిటర్ చేయాలని ఆర్డీని ఆదేశించారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ సర్వే, పి4 క్యూఆర్ కోడ్ ప్రాసెస్, ఎంప్లాయిస్ మిస్సింగ్ ఇన్ హౌస్ హోల్డ్, జియో కోఆర్డినేట్స్ పెండింగ్, డెత్ మార్క్ సిటిజన్స్, పీపుల్ వర్కింగ్ ఫ్రమ్ హెూం సర్వే, సిటిజెన్స్ ఈకేవైసీ, ఏపీ సేవా సర్వీసెస్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ దరఖాస్తుల పెండింగ్, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెండింగ్ ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులను స్టేజ్1 లో సచివాలయాల్లో అప్రూవల్ మరియు రిజెక్ట్ కు సంబంధించిన పెండింగ్ పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజు నాయుడు, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆర్బిఎస్కే అధికారి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఉగాది శుభాకాంక్షలు

**శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది అందరికీ శుభాన్నివ్వాలని ఆకాంక్ష**

**ప్రజలంతా ఈ ఏడాది సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్న ఎమ్మెల్యే**

**సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్న ఎమ్మెల్యే**



అనంతపురం అర్బన్, **మార్చి 29 :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ఉగాది పండుగ ప్రతీక అని.. తెలుగు లోగిళ్లు కొత్త శోభ సంతరించు కుంటాయన్నారు. కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నవ్యోత్సాహంతో ఉగాది జరుపుకోవాలని ఆకాంక్షించారు. మనిషి జీవితం షడ్రుచుల సంగమం అని మనకు గుర్తు చేసే తెలుగువారి పండుగ ఉగాది అన్నారు. తీపి, చేదు కలిస్తేనే జీవితమని ఆయన పేర్కొన్నారు. తెలుగు వారందరికీ ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఐశ్వర్యానికి తీసుకొస్తుందన్నారు. శ్రీ విశ్వావసు అంటే ఓ అర్థం ఉందని.. శ్రీ అనేది పవిత్రత, శుభత, ఐశ్వర్యాన్ని సూచిస్తుందన్నారు. విశ్వావసు అంటే ప్రపంచానికి శుభములు అందుతాయని అర్థం అన్నారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సరం శుభాన్ని, ఐశ్వర్యాన్ని అందించే సంవత్సరమని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ ఏడాదిలో ఆదాయం పుష్కలంగా లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. అలాగే చాలా మందికి ఎక్కువగా శుభ ఫలితాలు వస్తాయన్నారు. మన రాష్ట్రం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## రైతులకు అదనపు ఆదాయం కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

మండల వారీగా రైతుల కేస్ స్టడీ

నివేదికలను సమర్పించాలి.

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, : రైతులకు అదనపు ఆదాయం కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు శనివారం స్థానిక కలెక్టరేట్లోనే మినీ కన్ఫరెన్స్ హాల్ నందు వ్యవసాయ అనుబంధ రంగాల, మరియు గ్రౌండ్ వాటర్, మార్కెటింగ్ శాఖ, వివిధ శాఖల అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం మరియు ఉద్యానవన శాఖలలో సాంకేతికత మరియు ఖచ్చితమైన వ్యవసాయం. మెరుగ్గా స్వీకరించగల సామర్థ్యం మరియు క్షేత్రంలో ఆచరణాత్మకంగా అమలు చేయబడిన అధిక ఆదాయ పంటలు.టెక్నాలజీలను ఉపయోగించి పంటను పండించే ఐదుగురు రైతులను గుర్తించండి. టెక్నాలజీ వినియోగం వల్ల వారికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఆ కేస్ స్టడీస్ సమాచారం సమర్పించాలి. పంటలలో టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు

**వినియోగదారులను ప్రేరేపించండి.**

**అన్ని నివేదికలు డివిజన్ వారీగా సమర్పించాలి.**

**మండల వారీగా రైతుల కేస్ స్టడీ నివేదికలను**



**సమర్పించాలి.**

**ఉద్యానవన పంటలలో డ్రోన్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలి.**

ప్రతి రైతు ఎంత పంటను పండిస్తాడు మరియు ఎంత ఉత్పాదకత ప్రయోజనాలు పొందుతాడు. ఆ సమాచారం మండల వారీగా నివేదికలు సమర్పించాలి. రైతులు ఉద్యానవన పంటలు ఎక్కువ ఆదాయాన్ని ఎలా పొందడం మరియు మార్కెటింగ్ను సులభతరం చేయడం.అరటి మరియు దానిమ్మ పంటలలో టిష్యూ కల్చర్ నాటడం సామగ్రిని ప్రోత్సహించండి, ఉద్యానవన పంటలలో డ్రోన్ మరియు టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి 32 మండలాల్లోని 32 మంది రైతులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు పెనుకొండ ప్రాంతంలో గొర్రెలు లేదా మేక మాంసం ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఏ ప్రాంతంలోనైనా మొబైల్ మాంసం యూనిట్లు పనిచేస్తున్నాయి, ఆ యూనిట్లు వ్యక్తిగతంగా సందర్శించి కేస్ స్టడీని వివరంగా సమర్పించాలి. పట్టు రైతులకు డ్రోన్ల టెక్నాలజీలను ప్రోత్సహించండి.చేపల ఉత్పత్తి మరియు చేపల విత్తనాలను పెంచడానికి గొల్లపల్లి మరియు రిజర్వాయర్లు నీటిపారుదల శాఖతో ఇంజనీర్లతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేయాలని జలాశయాల వద్ద చేపలు పట్టేటప్పుడు ఎటువంటి వివాదాలు జరగకుండా వాటిని నివారించాలని మత్స్య శాఖ ఏడిని ఆదేశించారు నగరవనం కార్యక్రమాలను నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ఆదేశించారు జూన్ 5న మొక్కలు నాటడానికి పర్యావరణ దినోత్సవ ప్రణాళిక చేపట్టాలని జిల్లా అటవీశాఖ అధికారి ఆదేశించారు. భూగర్భ జలాలు ఆధ్వర్యంలో కృత్రిమ రీఛార్జ్ నిర్మాణం కోసం స్థలాల ఎంపిక మండల వారీగా విభజన నివేదికను సమర్పించాలి. 46 పాయింట్లు గుర్తించి వచ్చే శనివారం నివేదికను సమర్పించాలి. జిల్లాలో భూగర్భ జలాలను మెరుగుపరచడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారో తో సమన్వయం చేసుకోవడానికి? భూగర్భ జలాలను కొలవడానికి ఏ సాంకేతికతలను ఉపయోగిస్తారు? భూగర్భజలాలవిభాగంలోసాంకేతికతల వినియోగాన్ని గుర్తించండి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, పిడి విజయేంద్రప్రసాద్, ఏపీఎంఐపిడి సుదర్శన్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మత్స్య శాఖ ఏడి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్ డి ఎం రమణ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, మార్కెటింగ్ శాఖ, నరసింహమూర్తి గ్రౌండ్ వాటర్ అధికారి, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి :

### జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్



అనంతపురం, : ఏలూరు నగరపాలక సంస్థలో మున్సిపల్ కమిషనర్ రేపు జరగబోయే 30-03-2025 ముఖ్యమంత్రి ప్రోగ్రాం కి సచివాలయంలో 600 మంది ఉద్యోగులలో కేవలం మాల మాదిగల సచివాలయం ఉద్యోగులను 130 మంది నీ ఉగాది పండుగ సెలవు దినంఅయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా , కుల వివక్ష చూపుతూ సెలవు రోజు డ్యూటీ వేయడం అత్యంత నేరం రాష్ట్ర రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. కేంద్ర ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి కేసు నమోదు చేయిస్తాం.సమాజంలో రోజురోజుకీ కులం వివక్ష ,అంటరానితనం, పెరుగుతూ, అన్నిటికంటే మించి చదువుకున్న విద్యావంతుల్లో ప్రభుత్వం కార్యాలయాలలో పని చేసే చోటు అన్ని శాఖల్లో కూడా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల, వివక్ష అంటరానితనం చూపుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా వేధింపులు గురి చేస్తున్నారు.ఉన్నతాధికారుల పైన 3 ప్రకారంగా కేసు నమోదు చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము మంచి ప్రభుత్వంలో కూడా ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం రేపు జరగబోయే ముఖ్యమంత్రి కార్యక్రమానికి , ఏపీ లీవ్ రూల్స్ ప్రకారం ఉగాది పండుగ రోజున సెలవు ఉన్నప్పటికీ సెలవు ఇవ్వకుండా బలవంతంగా డ్యూటీ వేయడం జరిగింది అందులోనూ కేవలం మాల మాదిగ ఉద్యోగులకు మాత్రమే డ్యూటీ వేయడం చాలా దుర్మార్గం , చాలా హేయం ఇలాంటి చర్యలకు పాల్పడిన అధికారుల మీద కమీషనర్ మీద చట్టం ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేయాలని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 అంటరానితనం నిషేధం ఉన్నప్పటికీ ప్రాథమిక హక్కు ను ఉల్లంఘించి నందుకు కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటిని పూర్తిగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.

## నల్లమాడలో ఘనంగా తెదేపా ఆవిర్భావ వేడుకలు



నల్లమాడ,**(కదిలించే వార్త) మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లమాడ మండలంలో టీడీపీ నేత మైలే రామచంద్ర స్వగృహం నందు టిడిపి నేతలు,అభిమానులు టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ ఆధ్వర్యంలో శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని అందరికీ పంచి పెట్టారు.అలాగే మండల పరిషత్ ఆవరణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం,గురజాడ అప్పారావు,పొట్టి శ్రీరాములు, అంబేద్కర్,జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో ఇదే రోజున స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తు చేశారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడమని, దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన ఎన్టీఆర్ నేర్పారని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ,అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో టీడీపీ నిమగ్నమై ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా టీడీపీ ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శంకర్, టిడిపి నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషనాయుడు, బి. కేశవరెడ్డి,మంజు రెడ్డి,ఎల్ఐసి నరసింహులు,శివ ప్రసాద్ రెడ్డి,సుబ్బారెడ్డి,కుంచపు కేశవ పల్లపు శ్రీరాములు మధుసూదన్ రెడ్డి, మైలే రామచంద్ర,సురేందర్ రెడ్డి, డైరెక్టర్ ఎన్.నర్సింహులు, బి కే. మంజునాథ్ రెడ్డి,మణికుమారి గంగాధర్ బాలి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,నరసింహులు రవికుమార్,అమర్నాథ్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, **(కదిలించే వార్త) మార్చి 29 :** జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు... తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు..ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు... అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనలో చంద్రబాబు

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

పార్టీ జెండాను ఆవిష్కరించిన నాగేశ్వర రెడ్డి..





వల్లూరు **మార్చి 29 :** తెలుగువారి ఆత్మగౌరవం ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం అని వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి అన్నారు, తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం మండల పరిధిలోని వల్లూరులో పార్టీ జెండాను ఎగరవేశారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయ సాధనలో ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు, రాబోయే రోజుల్లో ప్రజలకు ఇంకా మంచి పాలన అందుతుందన్నారు, ప్రజలు కార్యకర్తలు నాయకులు పార్టీలో మరింత భాగస్వామి కావాలన్నారు, ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన వేడుకగా నిర్వహించారు, పెద్దలేబాక పంచాయతి పరిధిలోని చిన్న నాగిరెడ్డిపల్లె గ్రామంలో టిడిపి బూతు ఇంచార్జి ఎల్లప్పగారి రామచంద్ర రెడ్డి, దిగువ పల్లె గ్రామంలో టిడిపి నాయకుడు సుధా మదన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు, ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ బసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఏ ఓబాయపల్లి టిడిపి నాయకుడు పుత్తా ఈశ్వర్ రెడ్డి, కడప పార్లమెంటు టిడిపి తెలుగు యువత కార్యదర్శి కొప్పుల చిట్టిబాబు, కల్లూరు మధుసూదన్ రెడ్డి, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, రాజేష్, సుమన్, రామకృష్ణుడు, బూతు ఇంచార్జి మామిళ్ళ చెన్నారెడ్డి, ఓబులేష్ యాదవ్, బసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రసూల్, సురేంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, రాముడు, సుబ్బయ్య తో పాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్



ధర్మవరం,**మార్చి 29 :** ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోడాన్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం తనిఖీ చేశారు.గోడాన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం ఎమ్మార్వో నటరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఖలీమ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వినయ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి ఫక్రుద్దీన్, జనసేన పార్టీ ప్రతినిధి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పరమ శివుడు.. పంచముఖుడు

ఇన్ఫోగ్రాఫిక్



శివుడి రూపాల్లో పంచముఖ స్వరూపం ఒకటి. మామూలుకు భిన్నంగా ఉండే ఈ ఐదు ముఖాల శివుడి రూపం పంచభూతాలకు ప్రతీక. ఇవి శివుడి పంచకృత్యాలైన.. సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలను సూచిస్తాయి. అందుకే శివుణ్ని పంచముఖుడు, పంచవక్త్రుడు అని పిలుస్తారు. ఆదిదేవుడి ఐదు ముఖాల విశేషాలను తెలుసుకుందాం.

## సద్యో జాత

అప్పుడే పుట్టిన అని ఈ పదానికి అర్థం. ఇది పశ్చిమ దిశను చూస్తున్నట్టుగా ఉంటుంది. భూ (పృథ్వీ) తత్వానికి సంకేతం. మనిషి సహా మన చుట్టూ ఉన్న కదిలేది, కదలనిదీ అయిన సర్వ సృష్టికీ శివుడే మూలం. ప్రకృతిలోనూ, ప్రాణుల్లోనూ ఉన్నది ఈశ్వరుడే. ఈ సృష్టినీ, అందులోని జీవాన్నీ సమతూకంలో ఉంచేదీ మహేశ్వరుడే.

## వామదేవజి

వామ అంటే ఉత్తర, అందమైన అని అర్థాలు. అలా ఉత్తర దిశగా చూసే ముఖం వామదేవ. ఈ రూపంలో శివుడు సృష్టిని రక్షిస్తాడు. ఇది నీటికి సంకేతం. మన శ్వాసక్రియ, జీర్ణక్రియకు శక్తిని అందించేదీ ఆయనే. జీవులన్నిటికీ ప్రాణావసరమైన గాలి, నీరు, ఆహారం అందించి బతుకును సుసాధ్యం చేసేది కూడా పరమశివుడే.

## అఘోర

ఇది దక్షిణ దిక్కుకేసి చూస్తూ ఉంటుంది. అగ్నికి గుర్తు. విశ్వాన్ని సృష్టించిన విశ్వనాథుడే సర్వాన్నీ నాశనం చేస్తాడు. తనలో కలిపేసుకుంటాడు. అలా సృష్టి చక్రాన్ని తన నియంత్రణలో ఉంచుకుంటాడు. అంటే సృష్టించేదీ, రక్షించేదీ తానే%ఔ% ముగించేదీ తానే. అఘోర రూపం శివుణ్ని లయకారుడిగా చూపుతుంది. జీవితంలో మార్పు తప్పదని సూచిస్తుంది.


## తత్పురుషజి

ఈ ముఖం తూర్పు దిశగా మళ్లి ఉంటుంది. ఇది తిరోధాన కృత్యానికి సంకేతం. అంటే శివుడే శాశ్వతుడు మనం అనిత్యులం అని తెలుసుకోకుండా మాయలో పడేసేదీ ఆయనే అని తిరోధాన పదానికి అర్థం. ఈ రూపం వాయు తత్వానికి సూచిక. సృష్టికర్త అయిన శివుడే సృష్టిని తన మాయలో మునిగేలా చేసి, జీవులు తమ నిజ స్వరూపం గానీ, పరమశివుడి ఉనికిని గానీ తెలుసుకోకుండా చేస్తున్నాడు. అది తెలుసుకున్న నాడు మోక్షం సిద్ధిస్తుంది.

## ఈశాన

సృష్టి మొత్తానికీ అధిపతి ఈశ్వరుడే అని దీని అర్థం. పైకి చూస్తున్నట్టు ఉండే ముఖం ఈశాన స్వరూపం. ఆకాశ తత్వానికి ప్రతీక అయిన ఈ రూపం శివుడి అనుగ్రహ కృత్యాన్ని సూచిస్తుంది. సృష్టిలో సత్యం, అత్యున్నత జ్ఞానానికి నిలయం తానే అని శివుడు ఈ రూపం ద్వారా తెలియజేస్తాడు. అలా మనల్ని అనుగ్రహిస్తాడు. ఆయన అనుగ్రహం లేకుంటే మనకు ప్రశాంతత, జనన మరణ చక్రం నుంచి విముక్తి లభించవు.

# పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా శరీరంలో సంభవించే అద్భుతమైన మార్పులు ఇవే..!



పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. పొగ తాగడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. శరీరంపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావం పడుతుంది. అనేక వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పొగ తాగడం వల్ల చాలా మంది గుండె పోటు, క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. ఏటా వీరి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే పొగ తాగడం వల్ల తాగేవారికే కాకుండా వారి పక్కన ఉన్న వారికి కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఊపిరితిత్తుల్లో వ్యర్థాలు చేరి క్యాన్సర్ కు కారణం అవుతాయి. కనుక పొగ తాగడం అన్న అలవాటును మానుకోవాల్సి ఉంటుంది. అయితే పొగ తాగడాన్ని మానుకుంటే నెల రోజుల్లోనే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

## గుండె పోటు రాదు..

పొగ తాగడం మానేసిన వారిలో బీపీ గణనీయంగా తగ్గుతుంది. గుండె కొట్టుకునే వేగం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన ఏడాదిలోగా గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొగ తాగడం మానేసిన కొన్ని వారాల్లోగా ఊపిరితిత్తులు పూర్తిగా రికవర్ అయ్యే చాన్సులు ఉంటాయి. ఊపిరితిత్తుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దగ్గు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. పొగ తాగే వారిలో చాలా మందికి వాసన, రుచి సరిగ్గా తెలియవు. నాసికా రంధ్రాలు, రుచి కళికలు సరిగ్గా పనిచేయవు. కానీ పొగ తాగడం మానేసిన కొద్ది రోజులకు మళ్లీ ఎప్పటిలా అవి పని చేస్తాయి. దీంతో ఆహారం మీద దృష్టి పెడతారు. అలాగే వాసనలకు ప్రభావితం అవుతారు.

## క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది..

పొగ తాగడం వల్ల నోరు, ఆహార నాళం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. కానీ పొగ తాగడం మానేస్తే క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. శరీరంలో ఏవైనా చిన్నపాటి క్యాన్సర్ కణాలు ఉన్నా కూడా తొలగిపోతాయి. మంచి బలవర్ధకమైన ఆహారం తింటే క్యాన్సర్ కణాలను శరీరం నాశనం చేస్తుంది. దీంతో క్యాన్సర్ బారి నుంచి తప్పించుకోవచ్చు. పొగ తాగడం వల్ల దంతాలు, చిగుళ్లు తమ సహజసిద్ధమైన రంగును కోల్పోయి నల్లగా మారుతాయి. అలాగే నోట్లో బ్యాక్టీరియా చేరి నోటి దుర్వాసన వస్తుంది. నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. కానీ పొగ తాగడం మానేస్తే ఈ సమస్యలన్నింటి నుంచి తప్పించుకోవచ్చు. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసనకు అడ్డుకట్ట వేయవచ్చు.


## రోగ నిరోధక వ్యవస్థకు..

పొగ తాగడం వల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. దీంతో చిన్న వయస్సులోనే వృద్ధుల్లా కనిపిస్తారు. అదే పొగ తాగడం మానేస్తే చర్మం లోపల ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో చర్మం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. తిరిగి యవ్వనంగా మారుతారు. పొగ తాగడం వల్ల రోగ నిరోధక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా దగ్గు, జలుబు తరచూ వస్తుంటాయి. అయితే పొగ తాగడం మానేస్తే రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా మీరు అద్భుతమైన మార్పులను మీ శరీరంలో గమనించవచ్చు.

# వాస్తు వల్ల కలిసి వస్తుంది అంటారు.. ఎలా వస్తుంది?










వాస్తు వల్ల 'కలిసి వస్తుంది' అంటారు. ఏది కలిసి వచ్చేది? ఎలా వస్తుంది? అది అబద్ధం కాదా? బి. దాశరథి, చెర్లపల్లి. మీరు దేనిని కలిసిరావాలని అనుకుంటున్నారు? డబ్బునా? పదవినా? హోదానా? మీరు చేసే వ్యాపారాన్నా?.. ఇవి ఏవీ శాస్త్రానికి సంబంధించినవి కావు. శాస్త్రం ఉద్దేశం వేరు. మీ కోరికల లిస్టు వేరు. ఎందుకంటే.. మీకుండే కోరిక మరొకరికి ఉండకపోవచ్చు. మీకు ఇష్టమైనది ఇంకొకరికి ఇష్టం కాకపోవచ్చు. ఎందరు వ్యక్తులు.. ఎన్ని ఆలోచనలు. ఒక్కరికోసం, ఒక్కరి మనుగడ కోసం.. ఒక్క డబ్బుకోసం అంటూ ఒకచోట ఆగిపోయే దానిని శాస్త్రం అనడం చాలాతప్పు. వ్యక్తి ముందుగా వికాసం చెందాలి. అతను.. అతనికి అర్థం కావాలి. పని %-% పక్కనే ఫలితం ఉంటుంది. ఏ పనిని బట్టి ఆ ఫలితం తప్పక వస్తుంది. కలిసి రావడం అంటే.. మన అర్హత, మన నిజాయతీ, మన శ్రమ, మన జ్ఞానం (బుద్ధి), మన ప్రయత్నం.. ఇవి ముందు ఉండాలి. ఆ తరువాత ప్రకృతి సహకారం అనే శాస్త్ర అంతరంగం మనకు వేయివిధాలుగా తోడ్పడుతుంది. వంట చేయడానికి మంట ఉండాలి. ఆ మంటకు దైవకృప.. అంటే, నేచర్ సపోర్ట్ చాలా అవసరం. అద్భుతమైన కారు ఉంది. గొప్ప హైవే ఉంది. చక్కని డ్రైవింగ్ స్కిల్స్ ఉన్నాయి. దారిలో వెళ్తుంటే ఒక్కసారిగా తుఫాను %-% భారీ వర్షం %-% పిడుగులు %-% బీభత్సం ఉంటే.. ఏంటి పరిస్థితి? అప్పుడు నడక సాగుతుందా? ఇక్కడ వ్యక్తి ఉన్నాడా? మన మేధాశక్తికి కాలం అనుకూలం కావాలి. ఇది ప్రకృతి చట్టానికి పరిమితం. ఒక నియమం సృష్టిలో ఉంది. అంటే.. ఒక నియంత (రాజకీయపరమైన భావన కాదు) ఉన్నాడు విశ్వానికి. ఆయన చట్టపరిధిలో మన వ్యక్తిత్వం, మన గృహం ఉన్నప్పుడే విజయం! పట్టాలు తప్పనంత వరకే రైలు పరుగు. వ్యక్తిగత ధర్మం %-% కృషి ఉన్నంత వరకే కలిసి రావడం. మా ఇంటికి తూర్పులో ఇతరుల ఇల్లు ఉంది. మేము కాంపౌండు కట్టాలా? వాళ్లకు కాంపౌండు లేదు. ఎదుటివారి ఇంటిని మన హద్దుగా భావించకూడదు. అది వారి సొంతం. ఒక్కోసారి వాళ్ల ఇంటికి మన తూర్పు.. పడమర అవుతుంది. కాబట్టి, వాళ్లు కాంపౌండు కూడా కట్టకపోవచ్చు. అలాంటప్పుడు వారి ఇంటినుంచి వచ్చేవన్నీ మన ఇంటికే చెందుతాయి. ఒక ఇల్లు తన నిత్యవాడకంతో ఎంతో కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తుంది. పోతే.. వాళ్లవాళ్ల ఆహారపు అలవాట్లు ఎలా ఉంటాయో తెలియదు. అలా ఒక ఇంటి విధానం మన తూర్పును కలుషితం చేస్తుంది. తద్వారా మన ఇంటి వాతావరణం అనారోగ్యంగా మారుతుంది. కాబట్టి, ఎవరి హద్దులు వాళ్లు నిర్మించుకోవాలి. మీరు మీ ఇంటి హద్దును బట్టి కనీసం ఆరు అడుగులు ఎత్తు ఉండేలా కాంపౌండును కట్టండి. రెండు ఇండ్ల ప్రహరీల మధ్య స్థలం వదలాలి. అదికూడా మూడు అడుగులు. అయితే, వాళ్ల ఇల్లే వాళ్ల హద్దుమీద కట్టి ఉంటే.. మీరు కూడా మీ హద్దుమీదే కట్టండి. దానివల్ల మన హద్దులతో మన గృహం.. మన వాతావరణంలో ఉంటుంది. మా స్థలానికి ఉత్తరం రోడ్డు, తూర్పు రోడ్డు ఉంది. కానీ, చూసినవాళ్లంతా దిశలేని స్థలం అంటున్నారు. దానిని ఏం చేయాలి? అందులో ఇల్లు కట్టొచ్చా? బి. రవి, తేరాల. అది చక్కని వ్యాపార స్థలం. దిశలు లేని స్థలానికి భూమి బలం యాభై శాతమే ఉంటుంది. మీరు ఉత్తరం ముఖంగా అనుకునే ఆ దిశ.. మీకు ఈశాన్యం అవుతుంది. ఇలాంటి విదిక్కులు వచ్చినప్పుడు మీరు అనుకునే ఉత్తరం (ఈశాన్యం)లో రోడ్డు ఉంటే.. చాలా మంచిది. అలాగని గృహానికి అనుకూలం కాదు. ఏదైనా ఆఫీస్‌కు కానీ, వ్యాపార స్థలంగా కానీ చక్కగా వాడుకోవచ్చు. చాలా ప్రయోజనకర ఫలితాలు ఇస్తుంది. అలాంటివి ఎన్నోచోట్ల యోగిస్తున్నాయి. విదిక్కుల స్థలాల్లో నిర్మాణం చేసినప్పుడు దానికి విధివిధానాలు వేరుగా ఉంటాయి. సంపులు, బోర్లు, సెప్టిక్ ట్యాంక్, ఖాళీ స్థలం వదిలే విధానం, ఆఫీస్ అయితే కూర్చునే పద్ధతి.. అవన్నీ తెలుసుకొని నిర్మాణం చేపట్టండి. మీ ఇష్టం వచ్చినట్టు.. కాని దిశను తూర్పు అని, ఉత్తరం అని నిర్మాణం చేయకండి. దేనిని ఎలా కడితే బాగుంటుందో అలాగే కట్టాలి. ఇంటిలో ఈశాన్యంలో బరువు ఎందుకు వేయకూడదు? ఎక్కడ బరువు పెట్టాలి? మాది వ్యాపారం. స్థలం వాడకం ఎక్కువ. కె. చంద్రయ్య, ఆలేరు. ఎంత వ్యాపారమైనా దేని ప్రాముఖ్యం దానిదే కదా! ఇల్లు ఈశాన్యంలో బరువు వేయకూడదు అంటే.. ఆ దిశను మూయకూడదు అని అర్థం. ఇంటిలో ఎన్నో అవసరాలు ఉండొచ్చు. కొందరు అనేక వస్తువులు పెడతారు. తద్వారా అవి ఆ స్థానాన్ని కప్పేస్తాయి. అయితే, ఈశాన్యం వెలుగుతో ఉండాలి. తూర్పు %-% ఉత్తరాలకు ద్వారాలు, కిటికీలు పెద్దగా పెట్టడంలో ఉద్దేశం కూడా అదే! అది ఎక్కువ ఉదయపు కాంతి వచ్చేందుకు అనుకూలం. దానిని ఏవో బస్తాలు, డబ్బాలు పెట్టి కప్పకూడదు. అసలు మీ ఇల్లు పడమర వీధి ఇల్లా? తూర్పు వీధి ఇల్లా? అనేది తెలపలేదు. తూర్పు వ్యాపార గృహం అయితే.. ఈశాన్యంలోనే షట్టర్లు, ద్వారాలు ఉంటాయి. అప్పుడు మూసే అవకాశమే రాదు. ఇంట్లో కానీ, షాపులో కానీ నైరుతి %-% ఆగ్నేయం %-% వాయవ్యం %-% దక్షిణ %-% పడమర దిశలు వస్తుసామగ్రితో నింపుకోండి. తూర్పు %-% ఉత్తర %-% ఈశాన్యాలను నింపకండి. ఇంటికి అవి శ్వాస నాళాలు.

# శోక రాణులు 2

రమాయణం



నానమ్మ అంత్యక్రియలు మా ఊళ్లోనే చేశారు. చిన్నాన్న ఇల్లు దాటి వెళ్లొద్దు కనుక.. ఏవైనా పనులుంటే వాళ్ల కూతురు, మా కజిన్ సరస్వతక్కకి చెప్పేవాళ్లు. అలా.. ఒకరోజు కూనూరుకు వెళ్లి ఏవో వస్తువులు తెమ్మని పంపించారు. మమ్మల్ని రమ్మని పిలిస్తే మేమూ వెంట వెళ్లాం. మా సరస్వతక్క ఆరిందలా ఉండేది. తను అక్క కంటే రెండేళ్లు పెద్దది. అప్పటికి పదహారు %-% పదిహేడు ఏళ్లు ఉంటాయేమో.. అంతే! సినిమాల్లో సావిత్రిలా కళ్లు తిప్పుతూ, అప్పుడప్పుడూ కళ్లు వాల్చి మాట్లాడుతుండేది. కూనూరు వెళ్లి బండి దిగగానే ఇంటి ముందర బంకుల్లోనే (వరండాను బంకులు అనేవారు) కింద కూలబడి పెద్దగా ఏడవడం మొదలుపెట్టింది సరస్వతక్క. "ఓ ఉంకోమ్మా! మా ఉంకోమ్మా! నువ్వు ఎక్కడికి పోయినవు ఉంకోమ్మా! నువ్వులేని ఇంటికి ఒచ్చినము ఉంకోమ్మా! నీ ఇంటికి ఒచ్చినము ఉంకోమ్మా! నువ్వు అడివిల ఇల్లు కట్టుకోవటానికి పోయినవా ఉంకోమ్మా!.." ఇలా ఓ అయిదు నిమిషాలు రకరకాలుగా వర్ణిస్తూ ఏడ్చింది. అంతేకాదు, మమ్మల్ని కూడా ఏడవమని సైగ చేసింది. మాకేమో ఆ రంగంలో అంతగా నైపుణ్యం లేదు. అసలు ఆ రకంగా ఏడవాలని కూడా తెలియదు. పైగా తను ఇప్పటిదాకా నవ్వుతూ ఉండి.. ఒక్కసారిగా అలా ఏడుస్తుంటే నాకు ఆపుకోలేనంత నవ్వు వచ్చింది. ఈలోగా ఇంటిముందు చాలామంది గుమిగూడారు. అందులో ఒకాయన.. "ఏడ్వకమ్మాయి ఏడ్వకు! పాపం! ఏమయింది? ఎట్ల పోయింది దొర్సాని?! వారం కింద బాగుండె గద!" అని పరామర్శించాడు. ఇంకొకాయన.. అందర్నీ తోసుకుంటూ వచ్చి.. "పెద్దమ్మగారు మన మధ్య ఉండీఉండీ ఒక్కసారే దుబుక్కుమన్నరు" అన్నాడు. అతడు అన్న విధానానికి నేను ముఖం పక్కకు పెట్టి నవ్వకుండా ఉండలేకపోయాను. ఆ పక్కనే ఉన్న ఇంకొకామె.. "ఎట్ల అయితె గట్నే ఆయె గని, నువ్వుసుత పెద్దోండ్ల లెక్క శోకం బెట్టి మంచిగ ఏడుస్తానవ్! మీ నాయనమ్మ ఆత్మకు తుర్తి అయితది తియ్యి!" అంటూ.. "గీ వీళ్లెవలు?!" అనడిగింది. "మా పెదనాయన బిడ్డలు, మా చెల్లెండ్లు!" అన్నది సరస్వతక్క ముక్కు చీదుకుంటూ. "గీడ ఎప్పుడు కనబడ్లే !" అన్నదామె. "అవును! ఇక్కడ ఉండరు. ఘన్‌పూర్‌లో ఉంటరు" అన్నది సరస్వతక్క. ఆమె మమ్మల్ని కిందా మీదా చూసింది. మా నానమ్మ ఆత్మకు శాంతి లభించేలా బాగా శోకంపెట్టి ఏడ్చి ఆ వచ్చినామెకు విశ్వాసం కలిగించలేక పోయినందుకు నేను బాగా చింతించాను. మొత్తానికి మరి కొంతమంది వచ్చి పరామర్శించి, వాళ్లకోసం కూడా ఏడ్చేదాకా మా సరస్వతక్క ఇంట్లోకి రాలేదు. ఆ తర్వాతనే తీసుకెళ్లడానికి ఏవో సామాన్లు సర్దింది. "ఏడ్వకుంటే వీళ్లకు దుఃఖం లేదనుకుంటరు. మీకు ఎంత సైగజేసినా ఏడ్వరేందే?!" అని కొంచెం కినుకగా మమ్మల్ని అడిగింది. "మాకు నీ తీరుగ ఏడవరాదక్కా! అసలు ఏడ్పుడే ఒస్తలేదు" అన్నాం మేం. మా జవాబు తనకు సంతృప్తిని ఇచ్చిందో లేదో కానీ, సరస్వతక్క ఏమీ అనలేదు. మళ్లీ మా ఇంటికి వచ్చాక మాత్రం తన రేంజ్ పెరిగిపోయింది. బోలెడు ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. "అక్కడ అందరు ఒచ్చినారే?! మందలిచ్చిన్రా?!" అని చిన్నమ్మలూ, అత్తలూ అడిగినప్పుడు ఎవరెవరు ఏమన్నారో పూసగుచ్చినట్టు చెప్పింది సరస్వతక్క. తనెలా ఏడ్చిందీ, ఏమేం గుర్తు చేసుకున్నదీ వివరంగా చెబుతుంటే.. "ఎంతైనా ఆడిపిల్లల ప్రేమలే వేరు! అయినా ఇది బాగ వివరం గల పిల్ల" అని వాళ్లు మెచ్చుకుంటుంటే.. తన శ్రమకు తగిన ఫలితం దక్కిందని సరస్వతక్క సంతోషించింది. మేమూ ఆనందించాం.. మనకెటూ ఏడ్వడం రాదు కదా ! ఆ పన్నెండు రోజులూ మా అమ్మ పనితోనూ, వచ్చి పోయేవాళ్లను చూసుకోవడంలోనూ సతమతమై పోయింది. ఎప్పుడో ఓ పది నిమిషాలు తప్ప కనిపించేదే కాదు. ఇక నాన్న సామాన్లు తెప్పించడం, వంటవాళ్లను, అయ్యగార్లను మాట్లాడటం, రోజొక వీధి భాగోతమో, బుర్రకథో, హరికథో పెట్టించడం, వచ్చినవాళ్లకు అతిథి మర్యాదలు చేయడంలో మునిగిపోయి ఉండేవాడు. ఆ రోజుల్లో ఎన్నోరకాల మనుషులనూ, వాళ్ల ఏడుపులనూ, పిచ్చి ప్రశ్నలనూ, పరామర్శలనూ చూశాను నేను. ఎవర్ని ప్రశ్నలు అడుగుదామన్నా కుదిరేది కాదు. లచ్చక్క భర్త సత్యనారాయణ రావు బావ మాత్రం సరస్వతక్కను ఆటపట్టిస్తూ మమ్మల్ని నవ్విస్తూ ఉండేవాడు. "మీరిద్దరు అక్కాచెల్లెళ్లు, వీళ్లిద్దరు అక్కాచెల్లెళ్లు చెవులకు ఒకేరకం గున్నాలో, జూకాలో పెట్టుకుని మరీ ఏడవండి. ఒకే తీరువి లేకపోతే చెరో చెవికి పెట్టుకుని.. ఇంకో చెవి చేత్తో మూసుకుని ఏడవడం ప్రాక్టీస్ చేయండి. అప్పుడిక ఒచ్చినోళ్లకు మీరు చెప్పనవసరం లేకుండా ఒకే తీరు గున్నాలున్నయి గనుక అక్క చెల్లెళ్లని తెలిసిపోతది. కొన్ని ప్రశ్నలన్న తప్పిచ్చుకోవచ్చు. అట్లనే ఒక్కతీరు లంగా జాకెట్లు ఉన్నవాళ్లు అట్లనే ఏసుకోండి. దానివల్ల కూడా అక్క చెల్లెళ్లని తెలుస్తది" అనేవాడు. అంతే కాదు, మా శరత్ అన్న, జగన్ అన్న, బావలు కలిసి.. ఈ పన్నెండు రోజుల్లో ఎవరు బాగా ఏడ్చారు, ఎవరు సహజంగా ఏడ్చారు, ఎవరు ఎక్కువసార్లు ఏడ్చారు.. అని పరిశీలించి దుఃఖ ప్రవీణ, ఏడుపు రాణి, శోక వీణ.. ఇలా బిరుదులు ఖరారు చేశారు. ఉంకోమ్మ దినవారాలు అయిపోయాక తిరిగ్గా బడికి వెళ్లిన నన్ను చూసి మా వరదా రెడ్డి సారు.. "రమా! నీ పేరు తీసేసినం. ఇంక బడికి రానవసరం లేదు" అనీ.. "ఏమైంది?! చదువు అడుక్కు అయింది. గారెలు, బూరెలు పైకి అయినయి" అనీ ఓ వారం రోజులు సతాయించాడు. నా మీద అభిమానంతోనే సుమా! మరో వారంలోగానే నేను మిస్సయిన నోట్స్ అన్నీ రాసుకుని, పాఠాలు నేర్చుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చానన్నది వేరే

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం..

## 2వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు

'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' ద్వారా ప్రపంచ దేశాలకు అందుతున్న సాయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే నిలిపివేసిన విషయం తెలిసిందే. మన దేశంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ సంస్థ ద్వారా భారత్‌కు అందుతున్న రూ.182 కోట్ల (21 మిలియన్ డాలర్లు) సాయాన్ని కూడా నిలిపివేశారు. ఈ క్రమంలో ట్రంప్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2 వేల మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేశారు. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొంతమందిని మినహాయించి మిగిలినవారికి బలవంతపు సెలవులు ప్రకటించారు. ఈ విషయం యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపునకు ఫెడరల్ జడ్జి అనుమతించిన తర్వాత యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు విషయంలో ట్రంప్ యంత్రాంగం ముందుకెళ్లినట్లు తెలిసింది. తమ తొలగింపు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. కాగా, రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప.. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ శాఖను ఏర్పాటు చేశారు. దీని బాధ్యతలను టెస్లా బాస్ ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. డోజ్ బాధ్యతలు చేపట్టిన మస్క్.. ఖర్చు తగ్గింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అనేకమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసిన విషయం తెలిసిందే. కాగా, లో ప్రస్తుతం 10వేల మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నట్లు యూఎస్ మీడియా తెలిపింది. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ క్రమంలో 9,700 మందికిపైగా ఉద్యోగులను తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్లాన్ చేస్తోంది. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండేలా సవరణలు కూడా చేసినట్లు వార్తలు




Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com